19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

మంగళవారం | 11 నవంబరు 2025 | పేజీలు 8




సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రతి అర్జీని పరిష్కరిస్తాం: కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల

సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారులు వినతిపత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. కొన్ని సమస్యలకు అప్పటికప్పుడే పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పీజీ ఆర్ఎస్‌లో 218 అర్జీలు నమోదు అయ్యాయి.ప్రజల నుంచి వచ్చిన అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. తొలిసారిగా పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు వస్తే అధికారులు స్పందించి వారి అర్జీని పరిష్కరించాలన్నారు. ప్రజలు ఎవరైనా రెండు పర్యాయాలు



దాటి అర్జీలు ఇస్తే నమోదు సమయం లోనే వారి ఆధార్ కార్డు అనుసంధానంతో పింక్ స్లిప్ ధ్రువీకరణ పత్రం వస్తుందన్నారు. గతంలో వారిచ్చిన అర్జీలు, వాటి పరిష్కారం వివరాలు వస్తాయన్నారు. ఆ క్రమంలోనే ఒక విశ్రాంత ఉద్యోగి కె.వెంకటప్రసాద్ పిజిఆర్ఎస్‌కు వచ్చి 8 అర్జీలు ఇచ్చారని తెలిపారు. వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులకు ఈ విషయాలపై అవగాహన కల్పించారు. పింక్ స్లిప్ వస్తే వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, తదుపరి తక్షణమే పరిష్కార మార్గం చూపాలన్నారు. అధికారులంతా మీ పరిధిలోకి వచ్చిన అర్జీని నాణ్యతతో తక్షణమే పరిష్కరించాలన్నారు. మొంథా తుపాను వల్ల నష్టపోయిన మత్స్యకారులు, చేనేతలకు నిత్యవసర సరుకులు, పరిహారాన్ని తక్షణమే పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఇవ్వలేదనే ఫిర్యాదులు రాకూడదన్నారు. విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వ కార్యాలయాలకు రావడానికి ర్యాంప్, రైలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. లిఫ్ట్ సౌలభ్యం ఏర్పాటుపై నివేదిక ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: కావూరి రమణారెడ్డి

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇటీవల మొంత తుఫాను దెబ్బకు పంట నష్టపోయి రైతులకు నష్టపరిహారము చెల్లించాలని చీరాల వైఎస్ఆర్సిపి రైతు నాయకులు కావూరి రమణారెడ్డి చీరాల నియోజకవర్గంలో పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ కు వినతి పత్రం అందజేసారు.బోయినవారిపాలెం దగ్గర నుంచి విజయనగర్ కాలనీ పందిళ్లపల్లి వరకు పూర్తిగా వరి పంట దెబ్బతినిపోయిందని,అసైన్డ్ భూములు ఎక్కువగా ఉన్నందున ముఖ్యముగా చిట్టివాడ రైతులు పంటలు వేసిన వేలాది ఎకరాలు అసైన్డ్ భూములే అని వాటిని పంట నష్టం జాబితాలో నమోదు చేయలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను కోరడమైనదని రైతు నాయకులు రమణారెడ్డి తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని రైతులకు తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లుగా రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల వైఎస్ఆర్ సిపిరైతు విభాగ అధ్యక్షులు కావూరి రమణారెడ్డి, దేవ సహాయం రైతులు పాల్గొన్నారు.



## దళితులపై దాడి చేసిన దండగలను అరెస్టు చేయాలి

చీరాల, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా చీమకుర్తిలో దళిత సోదరులపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని డిమాండ్ చేశారు. చీరాల గడియార స్తంభం సెంటర్లో దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ కొంతమంది అగ్రకుల పెత్తందారులు దళితులతో ఉద్దేశ పూర్వకంగా గొడవకి దిగి వారిపై దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా దళితులపై దాడులు పెరుగుతూనే ఉన్నాయని.. వీటిని అరికట్టాల్సిన ప్రభుత్వాలు మౌనం పాటిస్తున్నాయని ఆరోపించారు. చీమకుర్తిలో జరిగిన దాడి ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చలపతిరావు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాపు కార్పొరేషన్ డైరెక్టర్లను నియమించాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని కాపు కార్పొరేషన్ కు వెంటనే డైరెక్టర్లు నియమించాలని సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు బహిరంగ లేఖ వ్రాశారు.సోమవారం భట్టిప్రోలు లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పెద్దన్న పాత్ర పోషించిన కాపు సామాజిక వర్గం పట్ల చిన్నచూపు యెందుకో అర్థం కావడం లేదని అన్నారు.అన్ని కార్పొరేషన్ లకూ డైరెక్టర్ లను నియామకం చేసిన ప్రభుత్వం,కాపు కార్పొరేషన్ కు తక్షణమే డైరెక్టర్ లను నియామకం చేయాలని సిఎం చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆత్మగౌరవం కు నిలువెత్తు నిదర్శనం గా ఉన్న కాపు సామాజిక వర్గం ను అవమానం చేస్తే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని శ్రీనివాసరావు హెచ్చరించారు.

## స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్ సలీమా



బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో సలీమా ప్రజల వద్ద నుండి అర్జీ లు స్వయంగా స్వీకరించారు.ఐ వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కారం చేయాలని సమితి అధికారులను ఆదేశించారు.

## నారాయణ స్కూలులో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల: కొత్తపేట నారాయణ స్కూల్‌లో నర్సరీ పీపీ 1,పీపీ 2 విద్యార్థుల కోసం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ప్రోగ్రాంను ఉత్సాహంగా నిర్వహించారు.విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ నైపుణ్యాలు, మరియు సామూహిక చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని స్కూల్ ప్రిన్సిపాల్ నిరూపమ అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించటం వలన చిన్న వయసులోనే విద్యార్థుల్లో ధైర్యం,స్పష్టత, ఆత్మనిబ్బరత పెంపొందిస్తే భవిష్యత్తులో వారు మంచి వ్యక్తిత్వంతో ,సమాజానికి సేవచేసే పౌరులుగా ఎదుగుతారని తెలిపారు.తల్లి దండ్రులు కూడా వారి పిల్లలు ఏ విదంగా చదువుతున్నారు వారి కాన్ఫిడెన్స్ లెవల్స్ ఎలా ఉన్నాయి అని అర్థం అవుతుంది అన్నారు.ఈ విధానం ను నారా యణ విద్యా సంస్థలు గత ఏడాది నుండి అందు బాటులోకి తెచ్చింది అన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్య అంటే కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి కూడా మార్గం చూపే ప్రక్రియ అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయడానికి,భయాన్ని దూరం చేయడానికి ఇలాంటి ప్రోగ్రాంలు ఎంతో ఉపయుక్తమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.కార్యక్రమం లో స్కూల్ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మైనర్లకు ఎస్సై కౌన్సిలింగ్

కంభం, మేజర్‌న్యూస్: మండల పోలీస్ స్టేషన్‌లో ఎస్సై బి.నరసింహారావు ఆధ్వర్యంలో మైనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపరాదని స్పష్టంగా హెచ్చరించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రుల బాధ్యత అని, అలా ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ శశికాంత్



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి సామాజిక ఆరోగ్యకేంద్రానికి సాధారణ వైద్యనిపుణుల్ని ఆశాఖ కేటాయించింది. ఆమేరకు డాక్టర్ పి. శశికాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. 1996 నుంచి అద్దంకిలో సామాజిక ఆరోగ్యకేంద్రం కొనసాగుతుండగా పూర్తికాలపు సాధారణ వైద్యనిపుణులుగా ఇద్దరు మాత్రమే పని చేశారు. గత కొన్నేళ్ల నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. ఖాళీ పోస్టులో డాక్టర్ శశికాంత్ ను నియమించారు. ఈయన 2016 నుంచి 2018 వరకు ఇదే ఆసుపత్రిలో సాధారణ వైద్యులుగా పని చేసిన అనుభవం ఉంది. ఆయన పని చేసిన కాలంలోనే దూరప్రాంతాల నుంచి రోగులు ఎక్కువగా అద్దంకి వచ్చేవారు. ఉన్నత చదువులు పూర్తి చేసిన తరువాత తాజాగా తిరిగి అద్దంకి ఆసుపత్రికి వైద్యనిపుణులుగా సేవలు అందించేందుకు వచ్చారు. గుండె, ఊపిరితిత్తుల సంబంధిత, రక్తహీనత, శ్వాసకోశ వంటి అన్ని రకాల వైద్యసేవలను అందించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## బాలుడి వైద్యఖర్చులకు ఆర్థిక సాయం



బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పసి బాలుడి వైద్య ఖర్చుల కోసం స్నేహితుల సహాయ సహకారాలతో బాలుడికి ఆర్థిక సహాయం అందజేశామని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. బాపట్ల పట్టణం వెంగల్ విహార్‌కు చెందిన ఆనంద్ దంపతులకు నాలుగు రోజులు కిందట బాబు జన్మించాడు. శ్వాసకోశ సమస్యతో వైద్యశాలలో మెరుగైన చికిత్స అందించడం కోసం సుమారు 8 లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు అన్నారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బాలుడి ఆరోగ్య సమస్యని తెలుసుకున్న ఆర్గనైజేషన్ సభ్యులు తమ దృష్టికి తీసుకురావడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం బాలుడి కుటుంబ సభ్యులకు అందించామన్నారు. జన్మించిన మూడు రోజులకే శ్వాసకోశ సమస్యతో ఇబ్బంది పడుతూ మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్న పసి బాలుడికి తాము అందించిన సహాయం చిన్నదేనని మరికొందరు ధాతలు ముందుకు వచ్చి బాలుడు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కోశాధికారి జోగి సువర్ణ రాజు, భీమా కోటేశ్వరరావు, యశం రాజా రమేష్, బొగ్గవరపు శివ,కరీం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో సూర్యలంక బీచ్‌లో సినిమా షూటింగ్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్లలో నూతన సినిమా షూటింగ్ చేస్తున్నట్లుగా సినీదర్శకుడు దిలీప్ రాజా చెప్పారు.సినిమా చిత్రీకరణ నిమిత్తం సోమవారం ఆయన నిర్మాత పవన్ కుమార్ తో కలిసి బాపట్ల, సూర్యలంక తదితర ప్రాంతాల్లో అయన పర్యటించారు. అనంతరం దర్శకుడు దిలీప్ రాజా మీడియాకు వివరాలను తెలిపారు.సూర్యలంక సముద్రతీరాన్ని తనసినిమాలో ఆంధ్రాగోవగా ప్రేక్షకులు చూడగలరనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు.ఆంధ్ర ప్రదేశ్‌లో సినిమా చిత్రీకరణకు కావాల్సిన అందమైన లోకేషన్లు పూర్తిస్థాయిలో ఉన్నాయని దిలీప్ రాజా వివరించారు. నిర్మాత పవన్ కుమార్ మాట్లాడుతూ సినిమాని పూర్తిగా పాటలతోసహా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే చితీకరిస్తామన్నారు. త్వరలో నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను ప్రకటిస్తామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో నటుడు మిలటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

## హోరెత్తిన శివనామస్మరణ



కర్లపాలెం, మేజర్ న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్న వారిపాలెం గ్రామం లోని రామాలయం ప్రాంగణంలో కార్తీక సోమవారం సందర్భం గా శివ లింగం, స్వస్తిక్, ఓం,శ్రీరామ్ రూపాలలో మహిళలు పమిదలు ఉంచి మహిళలు దీపాలు వెలిగించారు. భక్తిశ్రద్ధలతో పూజలు, భజనలు చేశారు.

# నెన్నూరుపాడులో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు శుభ పరిణామం



## యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట

### మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

టంగుటూరు, మేజర్‌న్యూస్: కొండపి మండలం నెన్నూరుపాడులో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు శుభ పరిణామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దేశ విదేశాలు తిరిగి పరిశ్రమలు పెట్టుబడులు తీసు కొస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం కనిగిరి పర్యటనలో రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఎంఎస్ఎంఈ పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. అందులో భాగంగా ప్రకాశం జిల్లా కొండపి మండలం నెన్నూరుపాడులో రూ.7 కోట్ల పెట్టుబడులతో ఎం.ఎస్.ఎం.ఈ పార్కుకి శంకుస్థాపన చేయనున్నారు. ఈఎంఎస్ఈ పార్క్ ద్వారా కొండపి నియోజకవర్గంలోని యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా వందలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో ఎంఎస్ఎం ఈ పార్క్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, మంత్రి నారా లోకేష్‌కి కొండపి నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆఫీసు భవన నిర్మాణానికి నిధులివ్వండి

- ఐడిఎస్ఎంటి ప్లాట్లు వేలానికి అనుమతివ్వండి
- మున్సిపల్ మంత్రి, సిడిఎంఏకు మేయర్ గంగాడ సుజాత వినతి





ఒంగోలు కార్పొరేషన్, మేజర్ న్యూస్: ఒంగోలు నగరపాలక సంస్థ ఆఫీసు బిల్డింగ్ నిర్మాణానికి నిధులిచ్చి సాయం చేయాలని, నగరంలోని ఐడిఎస్ఎంటి లే అవుట్‌లో మిగిలిన ప్లాట్లు వేలానికి అనుమతి ఇవ్వాలని రాష్ట్ర పుర పాలక, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పి నారాయణ, సిడిఎంఏ సంపత్‌కుమార్‌ను నగర మేయర్ గంగాడ సుజాత కోరారు. అమరావతిలోని సెక్రటేరియట్‌లో సోమవారం వారిరువురిని కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఒంగోలు కార్పొరేషన్ నూతన బిల్డింగ్ నిర్మాణ ప్రతిపాదనలు నిధులలేమి కారణంగా చాలా రోజుల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని, ఈవిషయాన్ని పరిశీలించి భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని కోరారు. ఒంగోలు నగరంలోని ఐడిఎస్ఎంటి లే అవుట్‌లో కొన్ని ఖాళీ ప్లాట్లు ఉన్నాయని, వాటిని వేలం వేసేందుకు గతంలో కొన్ని న్యాయపరమైన ఇబ్బందులు వచ్చాయని వివరించారు. ప్రస్తుతం ఆప్లాట్లు వేలం వేయడానికి న్యాయపరమైన ఇబ్బందులు కూడా ఏమి లేవని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం వేలం నిర్వహించేందుకు పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. . ఒంగోలు కార్పొరేషన్‌లో ఉద్యోగులకు సంబంధించి చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని, పర్యావసానం గా ఇప్పుడున్న ఉద్యోగులమీద పని ఒత్తిడి పెరి గిందని వివరించారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. కార్పొరేషన్ ఉద్యోగుల బదిలీలలకు సంబంధించి కార్పొరేషన్ టు కార్పొరేషన్ బదిలీలకు అనుమతులు ఇవ్వాలని కోరారు. కార్పొరేషన్ భవన నిర్మాణానికి నిధులు ఇచ్చే విషయం పరిశీలన చేస్తామని మున్సిపల్ మంత్రి నారాయణ హామి ఇచ్చినట్లు మేయర్ గంగాడ సుజాత ఈసందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా ఐడిఎస్ఎంటి లే అవుట్‌లో ఖాళీ ప్లాట్లు వేలానికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని, ఒంగోలు కార్పొరేషన్‌లో ఖాళీ పోస్టులు భర్తీ విషయం కూడా పరిశీలన చేస్తామని సిడిఎంఏ సంపత్‌కుమార్ హామి ఇచ్చారని మేయర్ తెలిపారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి




## గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో త్రిబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని చంద్రబాబు జగన్ పవన్ ముగ్గురు ముగ్గురేనని, మోడీకి తొత్తులుగా ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ శాసనసభ్యులు షేక్ మస్తాన్ విమర్శించారు. సోమవారం ఒంగోలు నగరంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో జరి గింది. రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన మంత్ర తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్రంలో దాదాపు 20 లక్షల పైగా వరి, సజ్జా జొన్న, పత్తి, మిరప బొప్పాయి అరటి లాంటి పంటలు దెబ్బతిన్నాయని ఒక్కొక్క ఎకరాకి సుమారుగా లక్షకు పైగా పెట్టుబడి నష్టం సంభవించిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, ఏపీసిసి ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి, కేకేసి రాష్ట్ర అధ్యక్షులు, దర్శి నియోజకవర్గ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ డిపార్టుమెంట్ కన్వీనర్ ఉద్దండి మల్లికార్జున్,ఒంగోలు, కనిగిరి, కొండేపి, ఎర్రగొండ పాలెం నియోజకవర్గాల సమన్వయకర్తలు బిఆర్ గౌస్, దేవరపల్లి సుబ్బారెడ్డి, శ్రీపతి సతీష్, పాలపర్తి విజేష్ రాజ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్రకార్యదర్శి మద్రాసుల ప్రవీణ్, దాసరి రవి, జిల్లా ఎస్సీ డిపార్టుమెంట్ చైర్మన్ మస్వం ప్రసన్న రాజు, జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంటుగుంట సుబ్బారావు, జిల్లా బీసీ డిపార్టుమెంట్ చైర్మన్సుబ్బారావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సుదర్శన రవి, ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధీర్ వర్మ, షేక్ రఫూఖ్ పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్క్‌తో గ్రామీణాభివృద్ధి దిశగా బలమైన అడుగు

### ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్



పామూరు, మేజర్‌న్యూస్: పీసీపల్లి మండలం లోని లక్ష్మక్కపల్లి పంచాయతీ పరిధిలోని లింగన్న పాలెం గ్రామం చరిత్రలో నేడు స్వర్ణాక్షరాలతో నిలిచి పోనుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నేడు ఎంఎస్ఎంఈ పార్క్ శంకుస్థాపన జరగబోతుందని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఇది కేవలం ఒక ప్రాజెక్టు కాదు పరిశ్రమల తో పల్లెప్రాంతాలకు కొత్త జీవం పోసే ఆర్థిక పునర్జన్మ అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈదిశదర్శక నిర్ణయం పల్లెల్లో కొత్త వెలుగులు నింపటం ఖాయం అన్నారు. లింగన్నపాలెం వద్ద ఏర్పాటవుతున్న ఎంఎస్ఎంఈ పార్క్ ద్వారా చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు బలమైన వేదిక సిద్ధమవుతోందన్నారు. అందువల్ల స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కలు గుతాయి. వలస బాట పట్టే పరిస్థితులు మారి స్వగ్రామాల్లోనే జీవనోపాధి కొనసాగించగలుగుతారు అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నిరంతర కృషి, సీఎం చంద్రబాబు అభివృద్ధి దృష్టి కలయిక ఈ ప్రాజెక్టుకు ప్రధాన ప్రేరణ అన్నారు. ఎంఎస్ఎంఈ పార్క్ వినూత్న పరిశ్రమా కేంద్రంగా మాత్రమే కాక స్థానిక రైతులు, కూలీల జీవితాల్లోనూ మార్పు తెస్తు ౦ది. ఇది ఒక ప్రాంత అభి వృద్ధి కీర్తి ప్రారంభం అని ఆయన గర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసేందుకు ప్రజలు, రైతులు, యువత, పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై, లింగన్నపాలెం చరిత్ర సాక్షిగా నిలిచే ఈ చారిత్రాత్మక ప్రారంభోత్స వాన్ని ఘనవిజయం చేయాలని పిలుపునిచ్చారు.

# నియోజకవర్గ కన్వీనర్ల వ్యవస్థ రద్దు

## నియోజకవర్గాలకు కొత్త ఇన్‌చార్జ్‌లు

### మీడియాతో బిజెపి జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాస్



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ కన్వీనర్ల వ్యవస్థను రద్దు చేసినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు శెగ్గెం శ్రీనివాస్ తెలియజేశారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో పలు విషయాలు మాట్లాడారు. అదే విధంగా ఏర్పడితే జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నటువంటి వారిని నియోజకవర్గాల ఇన్చార్జిగా నియమించడం జరిగింది. దీనిలో భాగంగా ఎర్రగొండపాలెం, మార్కాపురం, దర్శి నియోజకవర్గాలకు జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోకు రెడ్డిని ఇన్చార్జిగా నియమించడం జరిగిందని తెలిపారు. గిద్దలూరు, కనిగిరి నియోజక వర్గాలకు మరొక జిల్లా ప్రధాన కార్యదర్శి జెవి నారాయణను నియమించారు. కొండేపి, ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాలకు మరొక ప్రధాన కార్యదర్శి మాకినేని అమర్ సింహాన్ని నియమించడం జరిగింది. త్వరలో అన్ని మండలాలకు కూడా కొత్తగా ఇన్చార్జిలను నియమించడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేల్స్ కో కన్వీనర్ నిడమానవూరి చక్రవర్తి, మాజీ జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

# లేబర్ వెల్ఫేర్ బోర్డు సభ్యునిగా పి.వి.శివారెడ్డి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా మాజీ జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి లేబర్ వెల్ఫేర్ బోర్డుగా నియమితులైయ్యారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. బిజెపి రాష్ట్ర అధిష్ఠానం ఈ అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శివారెడ్డికి పదవి రావడంపై పార్టీ శ్రేణులు అభినందనలు తెలియజేశారు.

# కాలువ నిర్మాణానికి శంకుస్థాపన

ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్థానిక 18వ డివిజన్ చెరువు కొమ్ముపాలెంలో రూ.80లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిమెంటు కాలువ నిర్మాణానికి నగర మేయర్ గంగాడ సుజాత సోమవారం శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో కమిషనర్ కె.వెంకటేశ్వర్‌రావు, ఇంజినీర్‌ఏసయ్య పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్క్ కనిగిరి అదృష్టాన్ని మార్చే అభివృద్ధి అస్త్రం

## చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం పల్లెల్లో వెలుగు

### టిడిపి సీనియర్ నాయకుడు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి



పామూరు, మేజర్‌న్యూస్: ఎంఎస్ఎంఈ పార్క్ కనిగిరి అభివృద్ధి దిశగా మలుపు తిప్పే చారిత్రాత్మక నిర్ణయం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ప్రతి అడుగు పల్లెల్లో వెలుగు నింపుతుందని తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజక వర్గం టిడిపి సీనియర్ నాయకుడు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు.పీసీపల్లి మండలం లక్ష్మక్కపల్లి పంచాయతీ పరిధిలోని లింగన్నపాలెం గ్రామం నేడు చరిత్రలో నిలిచిపోనుందన్నారు. గ్రామీణ యువతకు ఉపాధి, ప్రజలకు ఆర్థిక బలం – ఇవే నిజమైన అభివృద్ధి సూచికలు. ఈ ప్రాజెక్టు వల్ల వలసలు ఆగిపో తాయి మన పిల్లలు స్వగ్రామాల్లోనే పనిచేసే దశ వస్తుంది అని ఆయన అన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలతో ఈ ప్రాంతం జీవం పొందుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపుతున్న దూరదృష్టి పాలన వల్లనే కనిగిరి అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెడుతుందని పోతిరెడ్డి తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అహర్నిశలు కృషి చేయడం వల్ల ఈ పార్క్ సాధ్యమైందని ఆయన అభివృద్ధి పట్ల చూపిన అంకితభావం ప్రశంసనీయం అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభం కనిగిరి ప్రజల కలను సాకారం చేస్తుందని అభినందించారు. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా లింగన్నపాలెం వద్ద జరుగనున్న ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి ప్రజలు, యువత, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.



స్వామి కీర్తనలతో మార్మోగిన శ్రీహరిహర క్షేత్రం

పూజల్లో శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యులు

పెద్ద సంఖ్యలో పాల్గొన్న సర్వదీక్షా స్వాములు

# భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి మహాపడి భజన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీ హరిహర క్షేత్రంలో ఆదివారం రాత్రి మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి మహాపడి భజన అత్యంత వైభవంగా జరిగింది. సర్వదీక్షా స్వాముల స్వామి కీర్తనలతో మహా పూజ ఘనంగా నిర్వహించారు. గోపాల్ గురుస్వామి, ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యంశర్మ ఆధ్వర్యంలో జరిగిన మహాపడి పూజలో స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిద్దా వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బమ్మ గార్ల అయ్యప్ప స్వామి సేవా సమాజం ఆధ్వర్యంలో సర్వదీక్షా స్వాములకు బిక్ష అందజేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా సుధాకర్ దంపతులు, చీమకుర్తి పరిసర ప్రాంతాల స్వాములు, వాసవి మహిళలు, ప్రముఖులు పాల్గొన్నారు.









## సీఎం రాక కోసం పూర్తయిన ఏర్పాట్లు

పి.సి.పల్లి, మేజర్‌న్యూస్: పి.సి.పల్లి మండలం లింగన్నపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవానికి మంగళశారం సీఎం చంద్రబాబునాయుడు రానున్న నేపథ్యంలో సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఏపిఐఐసి ఎండి అభిషేక్ కిషోర్, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, బి.ఎన్.విజయకుమార్, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్, కలెక్టర్ పి.రాజాబాబులు సోమవారం సభా ప్రాంగణం, పర్యటన ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు.





## మంత్రి స్వామితో యూనిసెఫ్ ప్రతినిధుల భేటీ



**ఒంగోలు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామితో యూనిసెఫ్ ప్రతినిధులు సోమవారం వెలగపూడి సచివాలయం లో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, డిజిటల్ అక్షరాస్యతపై ఉపాధ్యాయులకు, పోషకాహారం తయారీపై వంట మనుషులకు శిక్షణ, నీరు శుద్ధి చేయడం, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ తదితర వాటిపై యూనిసెఫ్ తరపున టెక్నికల్ సపోర్ట్ అందించే అంశంపై ఈ భేటీలో చర్చ జరిగింది. ఈ భేటీలో యూనిసెఫ్ ప్రతినిధులు డాక్టర్ జిలాలెం, డాక్టర్ సాలిమాతో పాటు APSWREIS కార్యదర్శి వి.ప్రసన్న వెంకటేష్, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




స్వాగతం... సుస్వాగతం
నేడు కనిగిరి నియోజకవర్గం, పి.సి.పల్లి మం,
గుంటూరు లింగన్నపాలెం గ్రామంలో
యం.ఎస్.యం.ఈ. పార్క్
ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న
గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు మా హృదయపూర్వక
స్వాగతం .. సుస్వాగతం
APMSME
DEVELOPMENT CORPORATION
సితార గ్రాండ్
కోవూరి నాగేశ్వరరావు
ఒంగోలు


స్వాగతం - సుస్వాగతం
నేడు కనిగిరి నియోజకవర్గం, పి.సి.పల్లి మండలం,
గుంటూరు లింగన్నపాలెం గ్రామంలో
యం.ఎస్.యం.ఈ. పార్క్
ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేయుచున్న
గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి
నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు
స్వాగతం - సుస్వాగతం
APMSME
DEVELOPMENT CORPORATION
శ్రీ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
హోటల్ సితార వేలైడేస్,
ఎఎస్ సిద్ధార్థ రెసిడెన్సి
ద్వారకా రెసిడెన్సి
స్వాగత్ రెసిడెన్సి, కాకినాడ
వేమూరి రామయ్య
మండల పార్టీ అధ్యక్షులు, పీ.సీ. పల్లి
వేమూరి లక్ష్మయ్య
టి.డి.పి. నాయకులు, పీ.సీ. పల్లి







# సర్వం కోల్పోయాం.. ఆదుకోండి

**మొంథా తుపానుతో రైతులకు తీరని నష్టం**
**ప్రజలు, రవాణా వ్యవస్థ అతలాకుతలం**
**తొలి రోజు కేంద్రం బృందం జిల్లాలో విస్తృత పర్యటన**
**అల్లూరు, కొప్పోలు రొయ్యల చెరువులు పరిశీలన**
**ఎన్జీపాడులో దెబ్బతిన్న పంటలు పరిశీలన, రైతులతో ముఖాముఖి**
**నష్ట తీవ్రతను కేంద్ర బృందానికి వివరించిన కలెక్టర్**
**రాజాబాబు, ఎమ్మెల్యే దామచర్ల, బీఎన్‌లు జిల్లాలో తీవ్ర నష్టం జరిగింది**
**కేంద్రానికి నివేదిస్తాం: కేంద్ర బృంద సభ్యులు**

ఒంగోలు, ఎన్జీపాడు, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను వలన ప్రకాశం జిల్లాకు కలిగిన నష్టాన్ని అర్థం చేసుకోగలమని కేంద్ర బృందం తెలిపింది. క్షేత్రస్థాయిలో జరిగిన నష్టం గురించి ప్రభుత్వానికి నివేదిస్తామని భరోసా ఇచ్చింది. ఈ తుఫాను వలన జిల్లాలో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులతో నియమించిన కమిటీ సోమవారం జిల్లాలో పర్యటించింది. పి.పౌసుమి బసు, మహేష్ కుమార్, శశాంక్ శేఖర్ రాయ్, సాయి భగీరథ్‌లతో పాటు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ కూడా వచ్చారు. ముందుగా ఒంగోలు నగరంలోని ఎన్ఎస్పి గెస్ట్ హౌస్‌కు రాగా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డిఆర్ఓ బి.చిన ఓబులేసు స్వాగతం పలికి ప్రకాశం భవనానికి తోడుకొని వచ్చారు.

**జిల్లా అంతటా నష్టం...**

జిల్లాలో ప్రధానంగా వ్యవసాయము, దాని అనుబంధ రంగాలు, రోడ్లు భవనాలు, ఇరిగేషన్ - ప్రాజెక్టులు, పంచాయతీరాజ్ రోడ్లు, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, పశుసంవర్ధక శాఖలతో పాటు ఒంగోలు నగరం పైనా ఈ తుఫాను తీవ్ర ప్రభావం చూపినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నష్టాన్ని తెలిపేలా గ్రీవెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను కేంద్ర బృందం వీక్షించింది. వీటికి సంబంధించిన వివరాలను స్వయంగా కలెక్టర్ వారికి వివరించారు. అనంతరం తుఫానుకు ముందు పరిస్థితి ఏ విధంగా ఉన్నదీ, తుఫాన్ సమయంలో ఎలాంటి పరిస్థితి తలెత్తిందీ, తుఫాను తర్వాత పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు తీసుకున్న చర్యలను తెలియజేసేలా ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను కూడా కేంద్ర బృందం వీక్షించింది.

**అన్ని విధాలుగా నష్టపోయారు**
**- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**

ఈ తుఫాను వల్ల రైతులతోపాటు చేపలు, రొయ్యల చెరువులు సాగు చేస్తున్నవారు కూడా తీవ్రంగా నష్టపోయినట్లు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్ కేంద్ర బృందానికి తెలిపారు. అల్లూరు, కొప్పోలు రొయ్యల చెరువులను కేంద్ర బృందం పరిశీలిస్తుండగా తుఫాన్ సమయంలో నెలకొన్న పరిస్థితి, వీటి సాగుదారులు నష్టపోయిన విధానాన్ని వారు వివరించారు. ఇందుకు సంబంధించిన వివరాలను బృందానికి అందజేశారు. ఇతర రంగాలపై చూపిన నష్ట ప్రభావాన్ని కూడా వారు వివరించారు. పరిస్థితిని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి బాధితులను ఆదుకునేలా అవసరమైన సహాయం అందించేలా చూడాలని కోరారు.

**మొత్తం కోల్పోయారుగా....**

కేంద్ర బృందం అల్లూరులోని వరి పొలాలను సందర్శించింది. నీరు నిలిచిపోవడం వలన వేర్లతో సహ కుళ్లిపోయిందని రైతులు వాపోయారు. అంతా అనుకూలిస్తే సంక్రాంతి సమయానికి పంట చేతికొచ్చేదని, ఇప్పుడు పరిస్థితి తారు మారైపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వరి దుబ్బులను తెచ్చి చూపించగా మొత్తం కోల్పోయారుగా అని కేంద్ర బృందం సభ్యులు సైతం ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అల్లూరు చెరువును బృందం పరిశీలించింది. తుఫాను సమయంలో ఈ చెరువు కట్టకు గండి పడే పరిస్థితి తలెత్తగా, జిల్లా యంత్రాంగం అప్రమత్తమై పరిస్థితిని అదుపులోకి తెచ్చిన తీరును వారు పరిశీలించారు. నీటి ఉధృతికి ఈ మార్గంలోని కల్వర్టు దెబ్బతినిన విధానాన్ని ఇంజనీరింగ్ అధికారులు ఈ సందర్భంగా వారికి వివరించారు.

**పత్తిపై అధిక ప్రభావం...**

నాగులుపలపాడులో దెబ్బతిన్న పత్తి పంటను ప్రతినిధుల బృందం పరిశీలించింది. పంట పూర్తిగా దెబ్బతిందని, వేర్లకు ఫంగస్ వ్యాపించడం వలన పొలంలో మరో పంట వేసే అవకాశం కూడా ఈ సీజన్లో లేదని రైతులు చెప్పారు. ఈ సమయంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రధానంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఈ బృందానికి వివరించారు. పశ్చిమ ప్రాంతంలో ఈ నష్టం అధికంగా ఉన్నట్లు తెలిపారు. పత్తి 8313, వరి 1557, సజ్జ 1388, మొక్కజొన్న 1260 హెక్టార్లలో దెబ్బతిన్నట్లు చెప్పారు. వీటితోపాటు మినుములు 26, వేరుశనగ 17, కందులు 89 హెక్టార్లలో నష్టపోయినట్లు వివరించారు. మొత్తంగా వివిధ రకాల పంటలు జిల్లాలో 12570 హెక్టార్లలో దెబ్బతిన్నట్లు చెప్పారు.

**ఆదుకోండి - ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్**

కేంద్ర బృందం గ్రీవెన్స్ హాలుకు వచ్చినప్పుడు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయం మిషన్ వైస్ చైర్మన్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజా సంఘాల నాయకులు కూడా కలిశారు. జిల్లాకు జరిగిన నష్టాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకునే చూడాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు.




## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు క్విస్ ఫార్మసీ కళాశాల, డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి వికసిత భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. దాంట్లో భాగంగా వారం రోజుల పాటు స్థానిక వెంగముక్కపాలెంలో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటిరోజు సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంగోల్ మేయర్ గంగాడ సుజాత పాల్గొని సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులను ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగం చేసి, వారికి సేవాగుణం అలవాటు చేయడం చాలా సంతోషంగా ఉందని మేయర్ ఈ సందర్భంగా అన్నారు. ఎన్ఎస్ఎస్, ఎన్ఎస్ కేసి ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నామని, విద్యార్థుల్లో సేవా భావం పెపొందించడం కోసం ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రిదేవి తెలియజేశారు. సేవా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వెంగముక్కపాలెంలోని రోడ్లను విద్యార్థులు శుభ్రం చేసి, శుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కిశోర్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనామూర్తి, స్టాఫ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా సీఎంం సహాయనిధి: ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న పేద ప్రజలకు 'ముఖ్యమంత్రి సహాయ నిధి' ఒక భరోసానిస్తుందని అని ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు & గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి 10వ విడతలో 74 మందికి, రూ. 32,26,235-00 ముప్పై రెండు లక్షల ఇరవై ఆరు వేల రెండు వందల ముప్పై ఐదు రూపాయలు మంజూరు చేయించారు. సోమవారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చిన ఎన్డియే ప్రభు త్వం అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన తనకు తెలియచేస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. పేదల ఆరోగ్యానికే ఎన్డీయే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుందని, ఎవరు అధైర్య పడొద్దని, ఎన్డీయే ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని, ఇప్పటి వరకు గిద్దలూరు నియోజకవర్గంలో 645 మందికి రూ. 6కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేశామని, పేదలకు మేలు చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## బెల్టుషాపులపై ఆకస్మిక దాడులు



అర్ధవీడు, మేజర్‌న్యూస్: కంభం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అర్ధవీడు మండలం చెర్లో దొనకొండ గ్రామ బస్ స్టాప్ వద్ద అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్నాడని వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడులలో సదరు వ్యక్తి వద్ద మొత్తం 10 లిక్కర్ బాటిల్స్ సీజ్ చేయడం జరిగిందిగా, బి. శ్రీనివాసు (చెర్లో దొనకొండ గ్రామం) అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కంభం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. కొండారెడ్డి మాట్లాడుతూ ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సీసాలు అమ్మిన, బెల్ట్ షాపులు నిర్వహించిన, అక్రమంగా మద్యం తరలించిన లేదా నిల్వ ఉంచిన, మద్యం విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై ఎవరైనా సమాచారం ఇచ్చిన పక్షంలో వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ దాడుల్లో ఇన్స్పెక్టర్ ఎస్.కొండారెడ్డితో పాటు సబ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, సిబ్బంది జి.రంగనాయకులు, శివాజీ, బాషా, షంషీర్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నాణ్యమైన సేవలందించాలి: ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు, మేజర్‌న్యూస్: లబ్ధిదారులకు నాణ్యమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం కోనంకి హైవే వద్ద ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. అలాగే మార్టూరులో పెయింట్ షో రూమ్‌ను ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రతి వ్యాపార సంస్థ ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సౌకర్యాలు పెరగడం అభినందనీయమన్నారు. వ్యాపారులు లాభాలకే పరిమితం కాకుండా, ప్రజలకు మంచి సేవలు అందించడం పట్ల కట్టుబడి ఉండాలన్నారు. ఇంధనం, పెయింట్ వంటి అవసర వస్తువులు నాణ్యతతో అందితేనే ప్రజలకు ఉపయోగం" అని తెలిపారు. ప్రభుత్వం చిన్న, మధ్య తరహా వ్యాపారాలను ప్రోత్సహి




స్తోందని, వ్యాపారులు పారదర్శకత, విశ్వసనీయతను కాపాడుతూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తాటి నాగేశ్వరరావు, కోటపాటి సురేష్, కామేపల్లి హరిబాబు, వీరవల్లి అప్పారావు, పోపూరి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు సురేంద్ర, ఆదినారాయణ, రజాక్, పాల్గొన్నారు.

**డైరెక్టర్లకు అభినందనలు...**

ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీ ఆర్డీసీ )డైరెక్టర్గా కారుమంచి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్‌గా హుస్సేన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. ఎం తో నమ్మకంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర స్థాయి పదవులు అప్పగించారన్నారు. ఆయా కార్పొ రేషన్ల అభ్యున్నతికి మెరుగైన సౌక ర్యాలు కల్పనకు పాటుపడాలని ఎమ్మెల్యే సూచించారు.





## సంగమేశ్వర ఆలయంలో దామచర్ల సత్య పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: కార్తీక సోమవారం సందర్భంగా పొన్నలూరు మండలం చెన్నిపాడు గ్రామం నందు వేంచేసి ఉన్న శ్రీ గంగా సమేత సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు కార్యక్రమంలో రాష్ట్ర మారిటైమ్



బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కొండపి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక మాస వనభోజనాల పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో నియోజి కవర్గంలోని ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## టాయ్స్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పట్టణంలోని ముంతా వారి సెంటర్ లో చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టాయ్స్ బొమ్మల షోరూమ్ ను చీరా శాసన సభ్యులుమద్దులూరి మాలకొండయ్య ప్రారంభించారు. చీరాలలో ఒక గొప్ప బొమ్మల దుకాణాన్ని తీసుకొచ్చినందుకు యజమానిని అభినందించారు. అన్ని వయస్సుల పిల్లలకు వినోదభరితమైన మరియు సురక్షితమైన బొమ్మలను అందించాలని యజమాన్యానికి సూచించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ శంకుస్థాపనలో ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, గుడ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని సాలిపేట గ్రామంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో నూతన నంగా నిర్మిస్తున్న శ్రీరామాలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన ప్రజల పునరావాసం కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో కూడిన ఆర్ అండ్ ఆర్ కాలనీలను నిర్మిస్తుందని తెలిపారు. ఎస్టీ కాలనీలో నిర్మిస్తున్న రామాలయ శంకుస్థాపనకు గ్రామస్తుల ఆహ్వా నం మేరకు హాజరై పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, రామాయ పట్నం పోర్టు, బీపీసీఎల్, ఇండో సోలార్ వంటి భారీ పరిశ్ర మలు నెలకొన్నాయని చెప్పారు. ఆ కంపెనీల కోసం భూ ములు త్యాగం చేసిన రైతుల కోసం అన్ని హంగులతో కూడిన పునరావాస కాలనీలు



నిర్మిస్తున్నామని,వారికి అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని వివరించారు. రామయ్య తండ్రి చల్లని దీవెనలు మనందరిపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ముందుగా ఈ కార్యక్రమా నికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు, పార్టీ నాయకులు, మహిళలు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగిర్ల నాగరాజు,పార్టీ నాయకులు చేవల రమణయ్య, అట్ల కోటయ్య,ఆవుల శ్రీను,పోలుగంగు కృష్ణ, గొల్లపోతు హరిప్రసాద్, సుబ్రహ్మణ్యం గద్దగుంట శీను, రావూరి వేణు పువ్వాడ వేణు, దామా వెంకటేశ్వర్లు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా పి.రామ




చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కె. ప్రభాకర్ రావు, గౌరవాధ్యక్షులుగా డి.హుస్సేన్, ఆర్థిక కార్యదర్శిగా బాలకేశవులు, మహిళా ఉపాధ్యక్షురాలుగా వైవీ విజయలక్ష్మి దేవి, కార్యదర్శిగా కప్పల చంద్రశేఖర్, అసోసియేట్ అధ్యక్షులుగా బి.ప్రదీప్ కుమార్, ఉపాధ్యాయ కన్వీనర్గా టి.దశరథ రామిరెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా ఎస్కే ఖాసీంవలి, ఎ.అనురాధలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారిగా డి.వెంకటేశ్వర్లు, ఎన్నికల పరిశీలకులుగా డి.సిద్దిక్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కె.ఎర్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీసులో వున్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయడానికి ఈనెల 14వ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల శాఖ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్‌లో జిల్లాలో ఇద్దరు ప్రతిభ

పిట్లవానిపాలెం మేజర్ న్యూస్ : రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్స్‌లో బాపట్ల నుండి ఇద్దరు అథ్లెట్లు ఘన విజయం సాధించారు.బాపట్ల జిల్లా పిట్లవానిపాలెం మండలం అలకాపురం గ్రామానికి చెందిన బేతాళం



అచ్యుత రామరాజు రాష్ట్ర స్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ లో విజయవాడలో నిర్వహించగా బి. అచ్యుత రామరాజు వయస్సు 70–74 మధ్య గ్రూపులో1 గోల్డ్ మెడల్ 3 సిల్వర్ మెడల్స్ సాధించగాఅలకాపురం గ్రామానికి చెందినబి హర్షవర్ధన్ రాజు విశాఖపట్నంలో జరిగిన అండర్19 స్కూల్ గేమ్స్ స్టేట్ మీట్ 2 గోల్డ్ మెడల్స్1 బ్రోంజ్ మెడల్స్ సాధించి బాపట్ల జిల్లాకు స్విమ్మింగ్ లో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారు.ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యంరాష్ట్రం నుంచి జాతీయ స్థాయికిఇద్దరికీ అభినందనలు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటూ బాపట్ల జిల్లా సిమ్మింగ్ అసోసియేషన్ మెంబెర్లు తెలియజేశారు.

## చేనేత అభివృద్ధికి ఇది చారిత్రాత్మక అడుగు: ఎమ్మెల్యే

వేటపాలెం, మేజర్‌న్యూస్: చేనేతల అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు. వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని చేనేతపురిలో టెక్స్టైల్ పార్క్ భూమి పూజ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చేనేతతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, సీనియర్ నాయ కులు నాసిక వీరభద్రయ్య, చీరాల మండల అధ్యక్షుడు గంజి



పురుషోత్తం, బుచ్చే శ్వరరావు, పిక్కి నారాయణ తదితరులు పాల్గొన్నారు.చేనేత వ్యాపారవేత్తలు, చేనేత రివర్స్, కార్మికులు భారీగా హాజరై ఆనందం వ్యక్తం చేశారు.ఈ టెక్స్టైల్ పార్క్ స్థాపనతో చేనేత కార్మికులకు మంచి రోజులు రానున్నాయి. ఇది చేనేత అభివృద్ధికి చారిత్రాత్మక అడుగు' అని ఎమ్మెల్యే అన్నారు.

## శ్రీశైలం క్షేత్రాన్ని మార్కాపురం జిల్లాలో కలపాలి

మార్కాపురం, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన మార్కాపురం జిల్లాలో పూర్వపు కర్నూలు జిల్లాలోని శ్రీశైలం క్షేత్రాన్ని కలిపి జిల్లా ప్రకటన చేయాలని



వైఎస్సార్సీపీ మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ ప్రైవేట్ పరం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్‌తో నియోజకవర్గ వ్యాప్తంగా సాగుతున్న కార్యక్రమంలో రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం డివిజన్ రాయలసీమలో అంతర్భాగంగా ఉన్న విషయాన్ని పాలకులు గుర్తుంచుకొని శ్రీశైలం క్షేత్రాన్ని మార్కాపురం జిల్లాలో అంతర్భాగం చేయాల్సిందేనన్నారు. దీంతోపాటు కృష్ణానది జలాల ప్రాతిపదికగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్ట్ హెడ్ రెగ్యులేటరీ ప్రదేశాన్ని కూడా మార్కాపురం జిల్లాలో ఉంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ రెండు అంశాలను మంత్రివర్గ ఉపసంఘం చర్చించి, తమ నివేదికలో చేర్చి ప్రభుత్వానికి సమర్పించాలని రాంబాబు డిమాండ్ చేశారు.

## కేంద్ర బృంద సభ్యులకు పుష్పగుచ్ఛం అందజేసిన కలెక్టర్

చీరాల, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావంతో బాపట్ల జిల్లాలో దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలను పరిశీలించేందుకు జిల్లాకు విచ్చేసిన కేంద్ర బృందం సభ్యులను సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. కేంద్ర ప్రభుత్వం, హోమ్ మంత్రిత్వ శాఖ,జాయింట్ సెక్రెటరీ, పౌసుమీ బసుకి చీరాల ఐటిసి గెస్ట్ హౌస్ నందు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. మంగళవారం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే తుఫాను భాధిత ప్రాంతాల ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం పరిశీలించనున్నారు. అనంతరం చీరాల తీర ప్రాంత గ్రామాలలో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించమన్నారు.



## ఘనంగా కోటి దీపోత్సవం

కర్లపాలెం , మేజర్‌న్యూస్: కర్లపాలెం వాసవి ఆర్య వైశ్య కల్యాణ మండపంలో కార్తీక మాసం పురస్కరించుకుని బోలా యపాలెం



శర్మ ఆధ్వర్యంలో కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రాభిషేకం, దామోదరపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుసుగుంట్ల వెంకట సుబ్బారావు, లలితబాబు,బొమ్మిశెట్టి కిషోర్, గుప్తా, నందిపాటి నాగమల్లేశ్వరరావు, కోడూరి చంద్ర,పివి రంగారావు ,పొనుగంటి సురేష్ బాబు,మెడతాటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



# పార్టీ వ్యతిరేకులపై అనర్హత వేటు వేయాలి: వైస్ ఎంపిపి



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: పుల్లలచెరువు మండల రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చోటుచేసుకుంటున్న అంతర్గత విభేదాలు, పార్టీ వ్యతిరేక ధోరణులు పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సిపి మండల వైస్ ఎంపీపీ లింగంగుంట్ల రాములు బహిరంగంగా డిమాండ్ చేశారు. వైస్ ఎంపీపీ రాములు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి పార్టీకి వ్యతిరేకంగా, ప్రత్యర్థి టిడిపికి మద్దతు తెలుపుతున్న ఎంపీటీసీలు కోట్ల నరసమ్మ, ఏగిరెడ్డిలు పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే అవకాశం ఉందని, వీరిపై సస్పెన్షన్ చర్యలు తక్షణం తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే చంద్రశేఖర్ పార్టీ జిల్లా నాయకత్వాన్ని కోరారు. రాములు గుర్తుచేస్తూ ఈ సంవత్సరం జరిగిన వైస్ ఎంపీపీ ఎన్నికల్లో కొంత మంది ఎంపీటీసీలు వైఎస్ ఆర్సిపి అభ్యర్థులకు వ్యతిరేకంగా టిడిపి అభ్యర్థులకు మద్దతు ఇచ్చారని తెలిపారు. అదే సమయంలో గంగవరం ఎంపీటీసీ కావాలనే ఉద్దేశపూర్వకంగా ఎన్నికలకు హాజరుకాకుండా ఇంట్లోనే ఉండిపోవడం ద్వారా పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించారని ఆరోపించారు. ఇటీవలి సర్వసభ్య సమావేశంలో కూడా అదే ఎంపీటీసీలు అధికార టిడిపి అభిప్రాయాలకు మద్దతు తెలపడంతో ఈ విషయంపై మండల స్థాయిలో తీవ్ర చర్చ నడుస్తోందని తెలిపారు. పార్టీ ఆదేశాలను విస్మరించి వ్యతిరేక ధోరణితో వ్యవహరించే వారికి వైఎస్ఆర్సిపిలో స్థానం ఉండకూడదు. పార్టీ గుర్తుపై గెలిచి, ఆదే పార్టీకి వ్యతిరేకంగా తిరగడం రాజకీయ నైతికతకు విరు ద్ధం. అలాంటి వారిపై అనర్హత వేటు వేయకుంటే, నేను వైస్ ఎంపీపీ పదవికి రాజీనామా చేయడమే కాకుండా, పార్టీ నుండి తప్పుకోవడం తప్ప మరో మార్గం ఉండదు అని రాములు స్పష్టం చేశారు. పార్టీ సిద్ధాంతాలను గౌరవించే నాయకులు, కార్యకర్తలు ఇలాంటి చర్యలను సహించరని ఆయన హెచ్చరించారు.

**మండల ప్రజల అభిప్రాయం**

పార్టీ గుర్తుపై గెలిచి ఆ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించడం సరైంది కాదని పలువురు పార్టీ అభిమానులు పేర్కొంటున్నారు. కానీ కొంతమంది వ్యక్తిగత స్వార్థంతో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయడం బాధాకరం అని స్థానిక పార్టీ నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక మరోవైపు రాములు చేసిన వ్యాఖ్యలతో రాజకీయ వర్గాల్లో చర్చ చెలరేగింది. పార్టీ అధిష్ఠానం ఈ వ్యవహారంపై ఏ నిర్ణయం తీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది. పార్టీ అధిష్ఠానం నిర్ణయం కోసం అందరి చూపు.



## రైతులకు అండగా సంఘం డెయిరీ

రేపల్లె, మేజర్‌న్యూస్: పాల ఉత్పత్తిదారులకు సంఘం డెయిరీ ఎంతగానో అండగా నిలబడుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. సోమవారం ఇసుకపల్లి పాల ఉత్పత్తిదారుల ప్రోత్సాహక బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రైతుకు పాడి పరిశ్రమ ఎంతగానో ఉపయోగపడుతుందని తమ పాడిన రైతులకు మద్దతు ధర కల్పిస్తూ సంఘం డైరీ యాజమాన్యం రైతులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వం కూడా ప్రతి రైతుకు అండగా నిలబడుతుందని తద్వారా పండించిన పంటకు కనీస మద్దతు ధర నిర్ణయించి రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసి వారి ఖాతాలోనే నగదును జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసుకపల్లి పాల ఉత్పత్తిదారుల వెల్ఫేర్ సోసైటీ అధ్యక్షులు ముత్తవరపు స్వతంత్ర తేజ కుమార్, సిహెచ్.ప్రశాంత్, కౌతరపు నాంచారావు, వీర శంకర్, యేమినేని యానాదిరావు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## వెంకయ్య ఆశ్రమంలో రోటరీ అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: కోరిగుంట్ల గవర్నమెంట్ హాస్పటల్ పక్క రోడ్డులోని వెంకయ్య ఆశ్రమంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మార్టూరు వాస్తవ్యులు డాక్టర్ కొర్రపాటి సుబ్రమణ్యం, హరిప్రియ పెళ్లి రోజు సందర్భంగా ఆశ్రమంలో అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాదాల సాంబశివరావు (రోటరీ అధ్యక్షులు), జాస్టి సాంబశివరావు (రోటరీ మాజీ అధ్యక్షులు) మద్దుమాల కోటేశ్వరరావు(రోటరీ మాజీ అధ్యక్షులు), షేక్ కాజా హుస్సేన్ (రోటరీ మాజీ అధ్యక్షులు) పాల్గొన్నారు. ఆశ్రమ అధ్యక్షుడు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ కొర్రపాటి. సుబ్రమణ్యం శ్రీమతి హరిప్రియ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కాపురం జిల్లాను వెంటనే ప్రకటించాలి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో మార్కాపురం జిల్లాను వెంటనే ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం బేస్తవారిపేటలో ఏర్పాటుచేసిన గిద్దలూరు నియోజకవర్గ సీపీఐ సహాయ కార్యదర్శి ఊరు మార్పు జోసెఫ్ సతీమణి స్వర్ణలత సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. వెలుగొండ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. మార్కాపురం జిల్లా అయినట్లయితే అత్యంత ప్రాధాన్యమైన వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేసి తద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు తాగునీరు అందించాలన్నారు. అలాగే ప్రాధాన్యతా క్రమంలో మార్కాపురం జిల్లాను అభివృద్ధి చేయడానికి తగిన నిధులు కేటాయించాలన్నారు. ఈనెల 18న సామాజిక న్యాయం, ఆత్మ గౌరవం పేరుతో దేశం మొత్తం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో దళితులు, ఆదివాసీలు , మైనార్టీల మీద దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత హక్కు ల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరువాది సుబ్బారావు, గిద్దలూరు సిపిఐ కార్యదర్శి కె.వి.రమణ, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి డాకాల పుల్లయ్య, కంభం మండల కార్యదర్శి ఎలం శ్రీనివాసులు, బెస్తవారిపేట కార్యదర్శి రాతం యోగయ్య, నియోజకవర్గ నాయకులు ఖలీల్, మార్కాపురం నియోజక వర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పీవీ కొండయ్య, మోక్షగుండం శాఖా కార్యదర్శి ఎం వీ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలో పరిశ్రమల పునాది

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని గంగపాలెం గ్రామంలో ఏర్పాటు కానున్న యం.ఎస్.యం.ఈ ఇండస్ట్రియల్ పార్క్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చ్యువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం స్థలాన్ని సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రాంతీయ స్థాయిలో పరిశ్రమల అభివృద్ధికి ఇది ఒక పెద్ద అవకాశమని, ఈ పార్క్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని వారు తెలిపారు. స్థల పరిశీలనలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ఏర్పాట్లను సమీక్షించారు. త్వరలోనే వర్చ్యువల్ శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించనుంది.



## దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన కలెక్టర్ వినోద్‌కుమార్

సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: మొంథా తుఫాను ప్రభావం వలన దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలను పరిశీలన చేసి అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పలు సూచనలు చేశారు. మొం థా తుఫాను వలన దెబ్బతిన్న పంట పొలాలు, కాలవుల సందర్శన, నష్టాల అంచనా, కేంద్ర బృందం బాపట్ల జిల్లా పర్యటన నిమిత్తం సోమవారం కారంచేడు మండలంలో దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తోలుత కారంచేడు మండలం, కారంచేడులో దెబ్బతిన్న పంట పొలాలను, కొమ్మురు కాలువకు గండి పడిన ప్రాంతంను ఆయన పరిశీలించారు. తదుపరి స్వర్ణ గ్రామంలో స్వర్ణ కాలువ పొంగి కొమ్మూరు కెనాల్లో కలిసిన ప్రాంతంను ఆయన పరిశీలించారు. అనంతరం కప్పల వాగు, పర్చూరు వాగులకు గండ్లు పడిన ప్రాంతాలను ఆయన పరిశీలిం చారు. దెబ్బతిన్న ప్రాంతాల పరిశీలనకు మంగళవారం విచ్చేయుచున్న కేంద్ర బృందం పర్యటనకు సంబంధించి రూట్ మ్యాప్ తయారుచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్సీ వెంకటరత్నం, డ్రైనేజీ ఈఈ మురళీకృష్ణ, కారంచేడు తాహసిల్దార్ నాగ రాజు, ఎంపీడీవో, ఇరిగేషన్ డ్రైనేజీ శాఖ డిఈలు,ఏఈలు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడిపే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




రేపల్లె , మేజర్‌న్యూస్: నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులను ఒత్తిడి గురి చేయవద్దు సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించరాదని రాత్రి సమయంలో అదనపు తరగతులు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ కె.సురేష్ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందించిన అనంతరం ఎస్ఎఫ్ఐ నేతలు మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో పలు విద్యాసంస్థల్లో క్లాసులు నిర్వహిస్తున్నారు సాయంత్రం 5 తర్వాత రాత్రి 8.30వరకు కూడా పలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్టడీ అవర్స్ జరుపుతున్నారు పలు సందర్భాల్లో విద్యార్థులు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులుగా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఒత్తిడి వల్ల సెలవు దినాల్లో పాఠశాలు,కాలేజీలు నిర్వహించడం వల్ల విద్యార్థులు అనారోగ్యాలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున సంబంధిత అధికారులుగా సెలవు రోజుల్లో విద్యాసంస్థలు నడపకుండా ఆదేశాలు ఇవ్వాలని లేని నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ గా విద్యా సంస్థలు ఎదుట ఆందోళన నిర్వహిస్తామని మనవి చేసు్తన్నాము అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ రేపల్లె ఏరియా కార్యదర్శి ఎం.సూర్య ప్రకాష్, అధ్యక్షులు జి.కళ్యాణ్ బాబు, సహాయ కార్యదర్శి వై.నవీన్, నాయకులు ఎస్.ప్రశాంత్, పి.సుమంత్,సిహెచ్.ఆనంద్, డి.గౌతమ్, కే.సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం

మార్టూరు, మేజర్‌న్యూస్: బల్లికురవ మండలం కొత్తపాలెం గ్రామ వాస్తవ్యులు ధూళిపాళ్ల పున్నారావు శ్రావణి కుమార్తె మోక్షశ్రీ పుట్టినరోజు సందర్భముగా స్థానిక అమ్మ ఆశ్రమంలోని వృద్ధులకు రోటరీ ఆధ్వర్యంలో అన్నదానం జరిపించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదాల సాంబశివరావు మాజీ అధ్యక్షులు మద్దుమాల కోటేశ్వరరావు పాల్గొన్నారు తన స్నేహితుని కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం జరిపించిన మాదాల సాంబశివరావు ధూళిపాళ్ల పున్నారావులకు ఆశ్రమ అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

# నేటి నుంచి 'స్వామిత్వ' ప్రత్యేక గ్రామసభలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గ్రామ కంఠాల్లో ఇళ్లు, స్థలాలకు ప్రాపర్టీ కార్డులు జారీ చేసే ముందు ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణకు సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నారు. స్వామిత్వ పథకంలో రెండో విడత కింద 45 లక్షల ఆస్తులకు కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజలకు వీటిని అందించే ముందు మరోసారి గ్రామసభలు నిర్వహించాలన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, సర్వే శాఖలు సంయుక్తంగా ఈ నెల 22 వరకు గ్రామసభలు నిర్వహించనున్నాయి. డ్రోన్ సర్వే తర్వాత గ్రామకంఠాల్లో ఆస్తులకు సంబంధించిన కొలతలు నిర్ధారించుకునేందుకు 2,300 గ్రామాల్లో సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు సిద్ధం చేశారు. గ్రామసభల్లో ప్రజల నుంచి వీటిపై అభ్యంతరాలు స్వీకరించాకే ప్రాపర్టీ కార్డులు జారీ చేయాలని నిర్ణయించారు. కార్యక్రమాన్ని అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఇటీవల జరిగిన సమీక్షలో ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మూడో దశ కార్యక్రమం కూడా ప్రారంభించి మార్చి నెలాఖరు నాటికి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం కోటి కార్డులు పంపిణీ చేయాలని ఆయన నిర్దేశించారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఎస్పీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల చట్టపరంగా విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అర్జీదారులకు భరోసా కల్పించారు. సోమవారం బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల వినతులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులను చట్టపరంగా విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరి స్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. జిల్లా ఎస్పీ గారు జూమ్ ద్వారా జిల్లాలోని పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. వచ్చిన అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమక్షంలోనే సంబంధిత పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్టపరంగా విచారించి నిర్దిష్ట గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. భార్యాభర్తలకు సంబంధించిన వివాదాలు వస్తే వీలైనంత వరకు ఇరువురికి కౌన్సెలింగ్ నిర్వహించి వారి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకొని వారి ద్వారా కూడా కౌన్సెలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ హోంగార్డు పోస్టులు మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ముందుగా డబ్బులు తీసుకుని ప్రజలను మోసంచేసే దళారుల మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తిగా ప్రక్రియ పూర్తిగా పారదర్శికంగా జరుగుతాయని పేర్కొన్నారు. ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియా లేదా అనధికారిక ప్రకటనలను నమ్మకూడదని, ప్రజలు జాగ్రత్తగా ఉండి ఇలాంటి మోసగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కుటుంబ వివాదాలు, ఉద్యోగాల పేరిట మోసాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, స్థల లాలకు సంబంధించిన వివాదాలు మరియు ఇతర పలు సమస్యల పరిష్కారం కోసం మొత్తం 62 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ ఇన్‌స్పెక్టర్ యు. శ్రీనివాసరావు, మహిళా ఎస్ఐ రాజ్యలక్ష్మి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, వర్చువల్ విధానం లో జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




## హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత విడనాడాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల, సెక్స్ వర్కర్స్ పట్ల వివక్షతను వీడనాడాలని వారి హక్కులకు భంగం కలిగించకూడదని వారికున్న చట్టాల పైన అందరికి అవగాహన కలిగించాలని మార్టూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.శేషగిరిరావు పేర్కొన్నారు. సోమవారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు బివి సాగర్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో సిబ్బందికి అడ్వకసి సమావేశం జరిగింది. ఈ అడ్వకేసి సమావేశము ముఖ్య ఉద్దేశం స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో పని చేస్తూ హెచ్ఐవి ఎయిడ్స్ సమూలంగా నిర్మూలించాలని, వారికున్న చట్టాలు పైన క్షేత్ర స్థాయి వరకు అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని అన్నారు, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ పథకాలు అన్నీ వారికి చేరువయ్యేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్టూరు ఎస్సై ఎస్కే సహిదా, హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరావు, ఆంజనేయులు పోలీసు సిబ్బంది, మార్టూరు హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ఔట్రిచ్ వర్కర్స్ టి.శ్రావణి, వి.మల్లేశ్వరి పిఈలు పాల్గొన్నారు.



## డ్రోన్ నిఘాతో పేకాటరాయుళ్ళు అరెస్ట్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: డ్రోన్ కెమెరా నిఘాతో పేకాట స్థావరంపై సోమవారం బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీసులు దాడులు నిర్వహించారు. చీరాల మండలం నక్కల వారి పాలెం పొలాల్లో పేకాట రాయుళ్లు నిర్వహిస్తున్న పేకాట శిబిరాన్ని డ్రోన్ నిఘాతో పోలీసులు గుర్తించారు. పేకాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి ఒక లక్ష 69 వేల 940 రూపాయలు నగదుతో పాటు 14 సెల్ ఫోన్లు, మూడు బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. పేకాటరాయుళ్లను చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాలమేరకు డిఎస్పీ ఎండి మొయిన్ ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై డ్రోన్ సహాయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి జూదలు నిర్వహించిన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పోలీసులు హెచ్చరించారు. ఈ దాడులలో చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులు అడ్డుకునే వారిపై చర్యలు తీసుకోండి

అద్దంకి, మేజర్‌న్యూస్: పేదలు నివాసముండే ఎన్టీఆర్ నగర్లో జరుగు తున్న అభివృద్ధి పనులను ప్రతిపక్ష రాజకీయ పార్టీ నేతలుఅడ్డుకుంటున్నారని, కోర్టులో కేసుల పేరుతో వేధిస్తున్నారంటూ తహసీల్దార్ జీ శ్రీచరణ్, పుర పాలక కమిషనర్ డి. రవీంద్రకు వినతిపత్రాలు అందించారు. ఐదు దశాబ్దా లుగా తాము నివాసాలు ఏర్పాటు చేసుకుని, చేతివృత్తులు, దినసరి వేతన కూలీలుగా జీవనం సాగిస్తున్న తమ నివాసాలపై దుష్ప్రచారం చేస్తున్నార న్నారు. మూడు నెలలుగా తమకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న రాజకీయపార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికే పాఠశాల, సైడు కాలువలు, సిమెంటు రహదారులు నిర్మించారని, ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారని, వీధిదీపాలు ఏర్పాటు. చేసినట్లు చెప్పారు. తమకు ఇబ్బంది కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవా లని కోరారు. వినతిపత్రం అందించిన వారితో పట్టణ తెదేపా అధ్యక్షులు అరిగల నాగరాజు, తెదేపా నేత కోనేటి అనిల్, స్థానికులు సుబ్బారావు, ఏసోబు, సత్యనారాయణాచారి, యల్లమందరావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ బాక్సులు అందజేత



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణం లోని ఎస్టీప్రాథమిక పాఠశాలకు ముండ్లపాడు గ్రామానికి చెందిన పులిరామచంద్రారెడ్డి అదేవిధంగా సీఎస్ పురం పట్టణానికి చెందిన మారెళ్లరవికుమార్ నాయుడు సంయుక్తంగా సుమారు 20వేల రూపాయలు విలువగల సౌండ్ బాక్సులు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ప్రభుత్వం కల్పిస్తున్న వసతులకు అదేవిధంగా దాతల సహకారంతో పాఠశాలలను మరింత అభివృద్ధిచేసి విద్యార్థులను ఉన్నతస్థాయిలో రాణించేలా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటున్నట్లు పులి రామచంద్రారెడ్డి, మారెళ్ల రవికుమార్‌లను ఆదర్శంగా తీసుకుని దాతలు విద్యాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దాతలుకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు ఆర్.కొండారెడ్డి, డి.రామిరెడ్డి(వెలిగండ్ల), జడ్పిహైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్ని సాబేగం, పాఠశాల హెచ్‌యం లక్కిపోగు ఆంథోనీ, ఉపాధ్యాయులు తోట శ్రీనివాసులు, పున్నమ్మ, సీఆర్పీ సతీష్, స్థానికులు బి.సురేష్, బి.ప్రసాద్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయండి



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం లక్ష్మక్కపల్లి పంచాయతీలోగల లింగన్నపాలెం గ్రామంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నేడు అనగా మంగళవారం ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని పార్కుని ప్రారంభించడం జరుగుతుందన్నారు. అన్ని మండలాల నుంచి కెఎస్ఎస్ సభ్యులు, బూత్ కన్వీనర్లు, యూనిట్ కన్వీనర్,కస్టర్ కన్వీనర్, ఎస్సీ నాయకులు, గ్రామ పార్టీ, మండల పార్టీ, నియోజక పార్టీ, జిల్లా పార్టీ, రాష్ట్ర పార్టీ వివిధ హోదాల్లో ఉన్న అనుబంధ సంఘ నాయకులు,మహిళా కమిటీ సభ్యులు విధిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి ఆదేశానుసారం కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పి.పి.పి విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ



పెద్దారవీడు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పెద్దారవీడు మండలం, సానికవరం గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ ప్రజా ఉద్యమం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా పెద్దారవీడు మండలం, సానికవరం గ్రామంలో గడప గడపకి వెళ్లి సంతకాలు సేకరణలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మూల రమణారెడ్డి, వైస్ ఎంపీపీ పోటు కుమారి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఒద్దుల శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ పల్లపాటి వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ నాయకులు, మహిళలు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో కార్తీక సోమవార పూజలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురం పట్టణంలోని అతిపురాతన మహిమాన్వితమైన శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం చంద్రమౌళీశ్వరస్వామి, కామాక్షి అమ్మవారికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, పరిసర గ్రామాల నుండి తెల్లవారుజామునే మహిళలు, మాలధారణ స్వాములు అధికసంఖ్యలో పాల్గొని దేవస్థానం ఆవరణలో కార్తీకదీపాలు వెలిగించి స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం దేవస్థానం ఆవరణ భక్తులతో కోలాహలం సందడి నెలకొన్నది.



## చిన్నారి శాన్వీక జన్మదిన వేడుకల్లో భోజన వితరణ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు కుమారుడు సిఎస్ పురం పంచాయతీ వార్డుమెంబర్, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు కుమార్తె కుమారి శాన్వీక పుట్టినరోజు సందర్భంగా సోమవారం స్థానిక వి.ఆర్.నగర్ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు మాలధారణ స్వాములకు భోజన వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం నిర్వాహకులు మన్నేపల్లిశ్రీనివాసులును స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి కుమారి శాన్వీకకు జన్మదిన శుభాకాంక్షలు ఆశీస్సులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాలకొండయ్య, గ్రంధి హేమసుందరం, బత్తుల వెంకటాద్రి, గ్యాస్ హరి, రేనాటి వెంకటేశ్వర్లు, చిరంజీవి, స్థానికులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మంగళవారం పిసిపల్లె మండలం లింగన్నపాలెం గ్రామం వద్ద సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమల పార్కు (ఎంఎస్ఎంఇ) ప్రారంభోత్స వానికి వస్తున్న రాష్ట్రఅభివృద్ధి ప్రధాత,స్వర్ణాంధ్ర రథసారథి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను మండలంలోని తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి నాయకులు అభిమానులు ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని మండల ఎన్డీఏ కూటమి నాయకులు అన్నారు. సోమవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్ అధ్వర్యంలో కూటమి నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎంఎస్ఎంఇ పార్కు మంజూరు




చేయించి అభివృద్ధిచేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులమీదుగా మంగళవారం ప్రారంభించనున్నారని కనిగిరి నియోజకవర్గ ప్రజలకు గర్వకారణం అని అన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంఎస్ఎంఇ పార్కు ప్రారంభించిన అనంతరం స్థానికంగా తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులతో ముఖా ముఖి సమావేశం నిర్వహించి అనంతరం బహిరంగ సమావేశంలో పాల్గొంటారని మండలంలోని ఎన్డీఏ కూటమి ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు మంగళవారం ఉదయం 9గంటలలోపు సభాప్రాంగణానికి భారీగా తరలివచ్చి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి నాయకత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని కూట మి శ్రేణులకు నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకట సత్యం, మండల జనసేన అధ్యక్షుడు జానపాటి రాజశేఖర్, మండల టిడిపి ప్రధానకార్యదర్శి గుజ్జుల తిరపతయ్య, మాజీ ఎంపిపి టి.పి.అల్లూరయ్య, బత్తుల వెంకటాద్రి, వెంకటకొండయ్య, ఏ.రామ కృష్ణంరాజు, దాసరి మల్లికార్జున, పలువురు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## బ్రహ్మానందం కాలనీ రోడ్డు అభివృద్ధి పరచాలి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని ఎన్ఎస్పీ కాలవ నుండి బ్రహ్మానందం కాలనీ రోడ్డు, కాలువలు నిర్మించే అభివృద్ధి చేయాలని స్థానికులు కమిషనర్ రవీంద్ర ను కలిసి వినతిపత్రం అందించారు. సర్వ నెం 972 బ్రహ్మ నంద కాలనీకి వెళ్ళి డొంక రోడ్డు రెవెన్యూ రికార్డుల ప్రకారం హద్దులు నిర్ణయించి రోడ్డు మరియు సైడ్ కాల్వ నిర్మాణం చేపట్టాలన్నారు. కాల్వ కట్ట నుండి బ్రహ్మానంద కాలనీ కి పోవు రోడ్డు మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగులని నిర్ధారించారు. కానీ వాస్తవంగా రెవెన్యూ రికార్డుల ప్రకారం 60 అడుగులు లేదనీ, మండల సర్వేయర్ గారిచే బ్రహ్మానంద కాలనీ డొంక రోడ్డు రెవెన్యూ రికార్డుల ప్రకారం హద్దుల నిర్ణయించి రోడ్డు మరియు సైడ్ కాల్వలను నిర్మించాలని వారు కమిషనర్ ను కోరారు. కమిషనర్ ను కలిసిన వారిలో మాగులూరు గోపాలకృష్ణ, మాగులూరి దశరధరాములు, మల్లాది రత్తయ్య, మేదరమెట్ల సీతారామయ్య, ధూళ్ళిపాళ్ళ పున్నారావు, చిన్ని శ్రీనివాసరరావు, తదితరులు ఉన్నారు.



## వృద్ధురాలకు బియ్యం పంపిణీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో, ప్రతి సోమవారం కర్లపాలెం మండలం పాత ఊరు గ్రామములో నివసిస్తున్న ఒక పేద మహిళా కుటుంబానికి 10 కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షులు పెనుమెత్సశివాజీ రాజు అందజేసినారు. ఈ సందర్భముగా శివాజీ రాజు మాట్లాడుతూ, మా వంతు సహాయంగా బియ్యము, నిత్యవసర సరుకులు, దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కూనం కృష్ణ, తూనుగుంట్ల రామ్మోహన్ రావు ,మంతెన సతీష్ కుమార్ రాజు , పెనుమెత్స భార్గవ శివరామరాజు, కృష్ణ కాంత్, రాజశేఖర్, భాగ్యరాజు, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి

పామూరు, మేజర్‌న్యూస్: పీసీపల్లి మండల పరిధిలోని లక్ష్మక్కపల్లి పంచాయతీ పరిధిలోని లింగన్నపాలెం గ్రామం వద్ద నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంఎస్ఎంఈ పార్కును ఘనంగా ప్రారంభించనున్నారని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు దారపునేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు బైరెడ్డి జయరామి రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ చారిత్రక నిర్ణయం స్థానిక నిరుద్యోగ యువతకు ఆశాకిరణంగా మారింది అన్నారు. లింగన్నపాలెం పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతం కావడం వల్ల ఈ పార్కు ఎంతో అవసరం అయ్యిందన్నారు. ఇప్పుడు ఇది నిజమవడంతో ఆ ప్రాంతం ఆర్థికంగా సామాజికంగా మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేయనుంది అని తెలిపారు. ఈ పార్కు



ప్రారంభానికి కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి సమష్టి ఫలితం ముఖ్యమంత్రి దూరదృష్టి వల్ల ఈ దశా పరిణామం సాధ్యమైందన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించి స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచడం ప్రభుత్వం తీసుకున్న గొప్ప అడుగు అని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, కేఎస్ఎస్ కుటుంబ సభ్యులు అందరూ పెద్ద ఎత్తున హాజరై ఈ మహత్తర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు.



## నిబంధనలు పాటించాలి: ఎస్సై జనార్ధన్

వేటపాలెం, మేజర్‌న్యూస్: వాహనదారులు రవాణా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వేటపాలెం ఎస్సై జనార్ధన్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై జనార్ధన్ నేతృత్వంలో 216 జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, లారీలు తదితర వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు హాని కలిగించే నిర్లక్ష్యపు డ్రైవింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. వాహనాలు నడిపే డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని, నిబంధనలు ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.



## అమరేశ్వర స్వామిని దర్శించుకున్న కోటిరెడ్డిస్వామి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: కార్తీక మాసం సందర్భంగా అమరావతిలోని అమరేశ్వర స్వామిని బిజెపి పెద్దారవీడు మండల మాజీ అధ్యక్షుడు బొచ్చు కోటిరెడ్డి స్వామి ధర్మపత్ని రవణమ్మ దంపతులు సోమవారం .దర్శించుకున్నారు. పుట్టపర్తి సాయిబాబా ఆశ్రమమును, బుద్ధుని విగ్రహమును తదితర దేవాలయాలను సందర్శించి స్వామిని దర్శించుకున్నారు. బొచ్చు కోటిరెడ్డి అయ్యప్ప మాల ధరించి పుణ్యక్షేత్రాలను ధర్మపత్ని రవణమ్మ దంపతులు వెళ్లి అమరావతిలోఉన్న పుణ్యక్షేత్రాలను దర్శించుకున్నారు.

## కనిగిరి అభివృద్ధి ఎమ్మెల్యే ఉగ్ర లక్ష్యం

హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు యంఎస్‌యంఇ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు పిసిపల్లి మండలం లింగన్నపాలెంకు వస్తున్న సందర్భంగా మండల పరిధిలోని సీనియర్ నాయకులు,(కుటుంబ సాధికార సభ్యులు), కార్యకర్తలు, అభిమానులు, మహిళా తల్లులు తప్పనిసరిగా హాజరు కావలెనని మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు తాతి రెడ్డి వీర నారాయణ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతి రెడ్డి, సింగల్ విండో చైర్మన్ కుందూరు నారాయణ రెడ్డి, సొసైటీ విండో డైరెక్టర్ వేశపోగు రాజేష్, టీడీపీ నాయకులు కూరకు వెంకట్ రైతు అధ్యక్షులు గాయం రామిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి



నరసయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కత్తి తిరుపాలు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలసాని కోటయ్య యూనిట్ ఇంచార్జ్ రాజా రామిరెడ్డి, కార్య నిర్వాహక కార్యదర్శి చీకటి వెంకట సుబ్బయ్య కార్యదర్శి మాలపాటి తిరుపతి రెడ్డి, తిమ్మారెడ్డి సర్పంచ్ కూడలి దశరద, దొడ్డిచింతల సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కోటపాటి శేషయ్య, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, హనుమంతునిపాడు వైస్ ప్రెసిడెంట్ కత్తి కిషోర్, యేండ్లూరి అశోక్, మాజీ ఎయంసి డైరెక్టర్ కొండేపోగు రాబర్ట్, గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాలు వాడకంతో ఎన్నో అనర్థాలు

కర్లపాలెం, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాలు వాడకంలో ఎన్నో అనర్థాలు కలుగుతాయని ప్రధానోపాధ్యాయురాలు సుగుణమణి అన్నారు. కర్లపాలెం మండలం జడ్పి హైస్కూల్ ప్లస్ లో బాపట్ల ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించిన ఏజీఎంఓ షేక్ యాసిన్ బాబా పాఠశాలను సందర్శించి మాదక ద్రవ్యాల వాడకం వలన అనర్థాల గురించి వివరించారు. వీటి నిర్మూలనకు ఈనాటి యువత పాఠశాల విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. సమాజానికి, కుటుంబానికి, దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదిగి అరోగ్యకరమైన దేశాభివృద్ధికి తోడ్పడాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. సుగుణము పిడి మెర్సి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## నాగ దాసరి సుహాస్ జన్మదిన వేడుకలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బ్రిటన్ స్ట్రీట్ నందు నివాసము ఉండు నాగ దాసరి కిరణ్, ప్రసన్నల పెద్ద కుమారుడు నాగ దాసరి సుహాస్ పదవ సంవత్సరం జన్మదిన వేడుకలు బ్రిటన్ స్ట్రీట్ సొంత గృహము నందు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలను గిద్దలూరు సూర్య రిపోర్టర్ మోత్కూరి నేమిలి గుండం పాల్గొన్నారు.

## నీలకంటపురం పాఠశాలలో కొత్త గది శంకుస్థాపన

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని ఎం.పి.పి.ఎస్. నీలకంటపురం పాఠశాలలో సర్వ శిక్ష అభియాన్ నిధులతో నిర్మించబడబోయే నూతన తరగతి గది నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. స్వప్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.సి. చైర్మన్ ఎస్. శివయ్య, కాంట్రాక్టర్ కొండలరెడ్డి, గ్రామ పెద్దలు డి. వెంకటసుబ్బారావు, పి. వెంకటసుబ్బారావు (బుల్లయ్య), ఒలుకుల వరప్రసాదరావు, పి. సుబ్బారావు, పి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల అభ్యాస వాతావరణాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు. గ్రామంలో విద్యా సదుపాయాల అభివృద్ధికి ప్రతి పౌరుడు సహకరించాలని నేతలు పిలుపునిచ్చారు.



## నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలి

### కేంద్ర బృంద సభ్యులకు సంఘం కార్యదర్శి బాలకోటయ్య వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మొథా తుఫాన్ వల్ల పంటల నష్టపోయిన కౌలు రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఈరోజు ఒంగోలు వచ్చిన కేంద్ర బృంద సభ్యులు కేంద్ర హెూం శాఖ సంయుక్త కార్యదర్శి పౌసుమి బస్సు, ఆర్థిక శాఖ డిప్యూటీ డైరెక్టర్ మహేష్ కుమార్‌లకు కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అధిక వర్షాల వల్ల జిల్లాలో సుమారుగా 25 వేల ఎకరాలు పంటలు పత్తి, సజ్జ, మిర్చి మొదలైన పంటలు దెబ్బతిన్నాయి. సాగు చేసిన వారిలో ఎక్కువమంది కౌలు రైతులు ఉన్నారు .అందువల్ల పంటల నష్టం కౌలు రైతుల పేరు మీద రాసి వారి నాదుకోవాలని కోరడం జరిగింది. ఈక్రాప్ కాలేదనే పేరుతో భూ యజమానుల పేరు మీద నష్టపరిహారం రాసి వారికి ఇవ్వడం వల్ల వాస్తవ సాగుదారులకు నష్టం జరుగుతుంది. గతంలో ఇలాంటి అనేకం జరిగాయి. అందువల్ల స్పష్టంగా కౌలు రైతుల ఆదుకునేందుకు నష్టపరిహారం వారికే ఇవ్వాలని, పంటల భీమా కూడా కౌలు రైతులకు ఇవ్వాలని బృందాన్నికోరడం జరిగింది. పశ్చిమ ప్రాంతం లో కూడా బృందం పర్యటించాలని నష్టం అంచనా వేయాలని వారిని కోరారు.

## రానున్న ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి రావడం తథ్యం

### మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి అన్నా



పొదిలి, మేజర్‌న్యూస్:రానున్న ఎన్నికల్లో వైయస్సార్‌కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి మాదాలవారి పాలెం గ్రామంలో నాసర్ మొహమ్మద్ వలి స్వామి గంగ మహోత్సవం సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు విద్యుత్ ప్రభలపై ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు అలివి కాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అయితే టిడిపి అధికారంలోకి వచ్చిన అనంతరం పేద ప్రజలు అల్లాడిపోతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి, సచివాలయ కన్వీనర్ గుంటూరు నాగిరెడ్డి గుంటూరి పిచ్చిరెడ్డి ,గుంటూరి శ్రీనివాసరెడ్డి, ఆనికాల ఈశ్వరరెడ్డి ,మీగడ ఓబులరెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరి



పొదిలి, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మార్కాపురం నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఏలూరి సంజీవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. భవిష్యత్తు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ దేనని, ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని, పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని జగన్ చెప్పారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కొత్తపట్నంలోని కళామందిరం వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈనెల 12వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ప్రజానీకం పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రతి గ్రామం నుండి నాయకులు కార్యకర్తలు పాల్గొనే విధంగా బాధ్యతలు తీసుకోవాలని తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల పార్టీఅధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పిటిసి, వైఎస్ఆర్ సీపీ నాయకులు, యూత్ కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సచివాలయ సిబ్బందిపై ఎంపిడివో ఆగ్రహం



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రభుత్వం పేదలు బలహీన వర్గాల కోసం తలపెట్టిన సర్వేలు, పనుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై ఎంపీడీవో ఎస్ సత్యం సోమవారం నాడు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక డిప్యూటీ ఎంపీడీవో చెన్నారావు తో కలిసి తాటిచెర్ల, బ్రాహ్మణపల్లి, అల్లినగరం సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అల్లినగరం సచివాలయ సిబ్బంది నిర్దేశించిన పనులను చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది గమనించి, తీరు మార్చుకోకుండా ఇలానే కొనసాగితే చర్యలు తప్పవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సర్వేలు, సంక్షేమం, నివేదికలు పేరుతో రకరకాల పనులు అప్పగిస్తున్నందున ప్రభుత్వ సిబ్బంది అందరూ కూడా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారదులుగా, బాధ్యతగా పనిచేయాల్సిన అవసరం ఉంది కావున, ఎవరి బాధ్యతను వాళ్లు విధిగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కౌశలం, సిటిజన్ ఈకేవైసీ,తల్లికి వందనం, చిన్నారుల బయోమెట్రిక్ నూతన నికరించడం, వాహనదాత ఆధార్ సీడింగ్, ఇలా అన్నీ సంక్షేమ పథకాలు వాటికి సంబంధించిన ప్రోగ్రెస్ ను సిబ్బంది అందరితో కలిసి సమీక్షించి వేగవంతం చేయటానికి కావలసిన సూచనలు సలహాలు ఇస్తూ అన్నీ కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. సచివాలయాల్లో హాజరు పట్టి, మూమెంట్ రిజిస్టర్, ఆన్లైన్ అటెండెన్స్, ఇతర రికార్డులను, పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రాముఖ్యంగా డిడివోలుగా వ్యవహరించే పంచాయతీ కార్యదర్శులు సంబంధించిన సచివాలయ సిబ్బందికి, పైఅధికారుల నుండి వచ్చే సమాచారాన్ని కచ్చితంగా తెలియజేస్తూ, సమన్వయంతో బాధ్యతగా పని చేయించాల్సిన అవసరం ఎంతైతే ఉందో, అదే విధంగా పనిచేయని సిబ్బందిపై పై అధికారులకు సమాచారం ఇవ్వాల్సిన బాధ్యతకూడా అంతే ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక సోమవారం వేడుకలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట, సంతనూతలపాడు తదితర కేంద్రాలలోని శ్రీరామలింగేశ్వర స్వామి, త్రిపురాంతక స్వామి తదితర ఆలయాలలో సోమవారం ఘనంగా కార్తీక మాస మూడవ సోమవారం వేడుకలు జరిగినవి. పేర్నమిట్టలోని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో పేర్ణమిట్ట సాయి కృష్ణ ఆధ్వర్యంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు ఘనంగా జరిగినవి. ఆలయ అర్చకులు సోమరాజు పల్లి అనిల్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో శివపార్వతులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండోమెంటు, దాతలు ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరుగుచున్నవి. సంతనూతలపాడులోని త్రిపురాంతక స్వామివారి ఆలయంలో ఆలయ అర్చకులు ఎస్.బుజ్జి బాబు శర్మ ఆధ్వర్యంలో స్వామి వాళ్లకు అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండోమెంట్ ఈవోలు ప్రసన్న లక్ష్మి, నారాయణరెడ్డి, తదితరులు ఈ వేడుకలను పర్యవేక్షిస్తున్నారు. భక్తులు మహిళలు అధిక సంఖ్యలో ఈ కార్తీకమాస మూడవ సోమవారం వేడుకల్లో పాల్గొని దీపారాధనలు వెలిగించి తదుపరి స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను సేకరించారు.

## పెండింగ్ సమస్యలపై దృష్టి సారిస్తా

### ఏపిఎంగా ప్రసాదరావు నూతన బాధ్యతలు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలంలో వెలుగు ప్రాజెక్టు కు సంబంధించి పెండింగ్ సమస్యలుపై దృష్టి సారించడం జరుగుతుందని నూతన ఏపిఎంగా బాధ్యతలు చేపట్టిన బలగాని ప్రసాదరావు అన్నారు. సోమవారం సాయంత్రం మండల వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పలు సమస్యలు పెండింగ్ ఉన్నట్లు తమ దృష్టికి వచ్చాయన్నారు. శ్రీనిధి రికవరీ దాదాపు 30 లక్షల వరకు ఉందని ఉన్నతి పథకం కింద 20 లక్షలు వరకు బకాయి ఉన్నట్లు తెలిసిందన్నారు. దీనిపై కమ్యూనిటీ కోఆర్డినేటర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి క్లస్టర్ వారిగా పెండింగ్ పై రికవరీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో జరిగిన తప్పిదాలు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యాలయంలో సిబ్బంది సహాయ సహకారాలతో మండలాన్ని అగ్ర స్థానంలో నిలుపుతామన్నారు. ఇప్పటికే వివోఏలతో సమావేశం ఏర్పాటు చేసి దశ నిర్దేశం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు ఝాన్సీ సుధాకర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్న శివారెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లేబర్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ గా నియమితులైన డేరింగ్ డ్యాషింగ్ డైనమిక్ యువనాయకుడు మాకు అత్యంత ఆప్తుడు మా అన్న పిడుగు శివారెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ పార్టీ అధినాయకుల ఆశీస్సులతో రాష్ట్రస్థాయి డైరెక్టర్‌గా నియమితులు కావడం శుభ పరిణామం అని ఇలాంటి పదవులు భవిష్యత్తులో మరెన్నో పొంది ప్రజలకు మంచి సేవ చేయాలని అందుకు కలియుగ వెంకటేశ్వరడు మీకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మీ అప్పిశెట్టి ఉదయ శంకర్ పట్టణ బిజెపి అధ్యక్షులు గిద్దలూరు కోరారు.

## వివాహ వేడుకల్లో వైసిపి నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉమ్మనపల్లి గ్రామానికి చెందిన చింతగుంట్ల వారి వివాహ వేడుకలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎంపిపి గాయం బలరామిరెడ్డి ఉమ్మనపల్లి గ్రామంలో చింతగుంట్ల యాకోబు (లేట్)- అచ్చమ్మ కుమారుడు ఆమోస్ వెడ్స్ రిబ్కా కళ్యాణ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను హనుమంతునిపాడు మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. న ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి నియోజక వర్గం బూత్ అధ్యక్షులు డాక్టర్ కస్తాల బాలాజీ, నల్లగండ్ల సర్పంచ్ బతుల శ్రీనివాసరెడ్డి, మిట్టపాలెం సర్పంచ్ సుబ్బారాయుడు, మాజీ సర్పంచ్ చంద్రయ్యా, మేకల రాఘవరాజు, ఉమ్మనపల్లి కన్వీనర్ వెంకటరావు, సోషల్ మీడియా అధ్యక్షులు వెలుగొండయ్య, వేశపోగు సుందర్, జయపాల్, ప్రసంగి, విక్టర్ బాబు, యాకోబు, రోశయ్య, పోతురాజు, హరికృష్ణ, గోపి, బాలకొటయ్య, ఇశ్రాయేలు, గంగయ్య, పోలయ్య, మల్లయ్య నాగయ్య పౌలు, బెన్నీ, జాకోబు, నల్లగండ్ల గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## బిక్షదాతలకు స్వాముల అభినందనలు

సీఎస్‌పురం, మేజర్‌న్యూస్: సిఎస్ పురంలోని పామూరు వెళ్లే రహదారి నందు గల అయ్యప్పస్వామి పీఠంలో అయ్యప్ప, శివ, ఆంజనేయ, భవానీ మాల ధారణ స్వాములకు సోమవారం సిఎస్‌పురం పట్టణ ప్రముఖులు పులిగడ్డకు చెందిన సంగిశెట్టి వెంకటరత్నం అంకమ్మ దంపతులు కుమారుడు శ్రీనాథ్ అవంతికల వివాహం సందర్భంగా బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా మాలధారణస్వాములు బిక్షదాతలను పీఠంశేషవస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపి నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో భిక్షదాతల కుటుంబసభ్యులు, మాలధారణస్వాములు,స్థానికులు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఉప విద్యాశాఖాధికారి



బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పిటికాయగుల్ల, స్థానిక జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలల 10వ తరగతి పరీక్షా కేంద్రాలను మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసరెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల్లోని సౌకర్యాలు, విద్యాశక్తి ప్రోగ్రాం తదితర అంశాలను పరిశీలించి, ఆయా ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. బాలుర ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న గ్రంధాలయం గదిని, పుస్తకాలను నిషితంగా పరిశీలించారు. కార్యక్రమంలో బేస్తవారిపేట, కంబం మండలాల ఎంఈఓలు ఎన్ మధుసూదనరెడ్డి, సీవీ రమణారెడ్డి, అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, భాస్కరరావు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి త్రిపురాంతకం జడ్పీహెచ్‌ఎస్ స్కూలు విద్యార్థి ఎంపిక



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ఈ నెల 26న అసెంబ్లీలో జరగనున్న మాక్ అసెంబ్లీకి ఎంపికైన త్రిపురాంతకం జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి ఎం.నవదీప్ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీకి ఎంపికయ్యాడు. విద్యార్థి నవదీప్‌కు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన సోషల్ ఉపాధ్యాయులు శంకర్‌రెడ్డి, జానకి బాయ్, శ్రీలక్ష్మిలతోపాటు విద్యార్థి నవదీప్‌ను హెచ్‌ఎం శ్రీనివాసులు ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

## ఉర్దూ మీడియం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



కంభం, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మైనారిటీస్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ వారు పంపిణీ చేసిన 10వ తరగతి ఉర్దూ మీడియం స్టడీ మెటీరియల్‌ను ఉప విద్యాశాఖాధికారి ఎం.శ్రీనివాసులు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా డివైఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ, సంబంధిత స్టడీ మెటీరియల్ 10వ తరగతి విద్యార్థులకు బహుళ ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. విద్యార్థుల వైజ్ఞానిక స్థాయిలను అంచనా వేస్తూ, అభ్యసన మెళుకువలను, నైపుణ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు టి.అబ్దుల్ సత్తార్, టి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వై.వీరనారాయణ, పీ.డి.ఎస్.సుబ్రమణ్యం, సి.ఆర్పీ.మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఉద్యానశాఖాధికారి ఆదిరెడ్డి



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ఇటీవల వచ్చిన మోంథా తుఫాన్ వలన కురిసిన వర్షాల కారణంగా వర్షాలకు దెబ్బతిన్న పంటలను యర్రగొండపాలెం ఉద్యాన శాఖ అధికారి ఆదిరెడ్డి సోమవారం దోర్నాల, పెద్దారవీడు మండలంలోని నల్లగుంట్ల, కొత్తూరు, సానికవరం, మద్దలకట్ట గ్రామాల్లో పర్యటించి పంటల పరిస్థితిని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.





# సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు

- నేడు లింగన్నపాలెంకు చంద్రబాబు రాక
- భద్రత విధుల్లో 800 మంది పోలీస్ అధికార, సిబ్బంది
- విధుల్లో పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనకు సర్వం సిద్ధం అయ్యింది. కనిగిరి నియోజకవర్గంలోని పీసీ పల్లి మండలం లింగన్నపాలెం గ్రామంలో మధ్య, చిన్న, సూక్ష్మతరహా పరిశ్రమల పార్కు ప్రారంభోత్సవానికి విచ్చేయచున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు నేతృత్వంలో భద్రత విధుల్లో ఉన్న పోలీసు అధికార, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి తమ విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలంటూ ఎస్పీ సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ బందోబస్తు ఏర్పాట్లపై మాట్లాడుతూ బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన స్థలాలకు నిర్దేశించిన సమయానికి తప్పనిసరిగా హాజరై ఉండాలని ఆదేశించారు. హెలిప్యాడ్, ముఖ్యమంత్రి కాన్వాయ్ మార్గం, పైలాన్, సభా ప్రాంగణం ప్రాంతాల పరిసరాల్లో విధులు నిర్వహించే సిబ్బంది కాన్వాయ్ వచ్చే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే వివిఐపి, విఐపి వాహనాలను కేటాయించిన స్థలాల్లోనే పార్కింగ్ చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఇద్దరు ఏఎస్పీలు, ఎనిమిది డిఎస్పీలు, 20 సీఐలు, 49 ఎస్ఐలతో పాటు మొత్తం 800 మంది పోలీసులు, హోంగార్డులు, ఇతర భద్రతా సిబ్బందిని బందోబస్తు విధుల్లో నియమించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడకుండా ఆరు ప్రత్యేక మొబైల్ బైక్ పెట్రోలింగ్ టీమ్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం హెలిప్యాడ్ నుండి సభా స్థలి వరకు ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను ఎస్పీ పరిశీలించారు. కాన్వాయ్ ప్రారంభం నుండి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, క్రమపద్ధతిలో బందోబస్తు నిర్వహిస్తూ పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు, ఎస్సైలు ఉన్నారు.

# నా ప్రాణం ఉన్నంత వరకు మార్కాపురాన్ని అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే కందుల



పొదిలి, మేజర్‌న్యూస్: నాప్రాణం ఉన్నంత వరకు మార్కాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి మాదాలవారిపాలెం గ్రామంలో నాసర్ మొహమ్మద్ వలి స్వామి గంధ మహోత్సవం సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ పై ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని పేర్కొన్నారు. మార్కాపురం ను జిల్లా చేస్తానని చెప్పిన హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నెరవేరుస్తున్నారని తెలిపారు. త్వరలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గంలో త్రాగు, సాగు నీటి సమస్యను పరిష్కరించి శస్యశ్యామలం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, మాజీ వార్డు సభ్యులు మీగడ ఈశ్వరరెడ్డి, మీగడ నడిపి ఓబులరెడ్డి,మాజీ కొనకనమిట్ల మండల అధ్యక్షుడు తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జానీ భాష, తానికొండ వెంకటరావు, కొండాయపాలెం సర్పంచ్ సన్నెబోయిన సుబ్బారావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మెకానికల్ ఇంజినీరింగ్‌లో అవకాశాలు అపారం

### ఇస్రో మాజీ సైంటిస్ట్ టిఎస్ రఘురామ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజుల పాటు ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్ డీపీ) నిర్వహించారు. "మెకానికల్ ఇంజనీరింగ్ ఫర్ మోడ్రన్ వరల్డ్" (నెక్స్ట్ జనరేషన్ మెకానికల్ ఇంజనీరింగ్ టెక్నాలజీస్) అనే అంశంపై ఈ ఎఫ్ డీపీ జరిగినట్లు విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి తెలియ జేశారు. వారం రోజుల పాటు ఆన్ లైన్‌లో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 150మంది ఉపాధ్యాయులు పాల్గొని మెకానికల్ ఇంజనీరింగ్‌లోని వివిధ అంశాలు, టెక్నాలజీ, కంప్యూటర్లతో అను సంధానం, భవిష్యత్తులో రాబోయే విప్లవాత్మక మార్పులు, సంభవిస్తున్న మార్పులకు తగ్గట్లుగా ఉపాధ్యాయుల సంసిద్ధత పై శిక్షణ పొందారు. వారం రోజుల పాటు జరిగిన ఈ ఎఫ్ డీపీ కార్యక్రమంలో ఐఐటీ, ఎన్ ఐటీ, ఇస్రో, డీఆర్ డీవో, ఎన్ ఎమ్ ఎల్, వివిధ అంతర్జాతీయ సంస్థలకు చెందిన నిపుణులు ఈ ఎఫ్ డీపీలో ఉపాధ్యాయులకు శిక్షణఇచ్చారు. ముగింపు కార్యక్రమంలో ఇస్రో మాజీ సైంటిస్ట్ టిఎస్ రఘురామ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో క్విస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు, డీపీఎస్ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బా రావు, వివిధ విభాగాలకు చెందిన హెచ్ వోడీలు, డీన్‌లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. కార్యక్రమానికి మెకానికల్ హెచ్ వోడీ డాక్టర్ సమీర్ కుమార్ దేవరకొండ కన్వీనర్‌గా, సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్ కో - కన్వీనర్‌గా వ్యవహరించారు.

## బిజెపి నియోజకవర్గాల ఇన్‌చార్జిగా అశోక్‌రెడ్డి నియామకం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్ రెడ్డిని ఎర్ర గొండపాలెం, మార్కా పురం, దర్శి నియో జక వర్గాలకు ఇంచార్జ్‌గా నియమిస్తూ జిల్లాపార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు పత్రికా ప్రకటనలో తెలియ జేశారు. గతంలో ఉన్నటువంటి నియోజకవర్గాల ఇన్చార్జిల వ్యవస్థను రద్దు చేస్తూ కొత్తగా జిల్లా ప్రధాన కార్యదర్శిలకు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను అప్పజెప్పడం జరిగింది. తంగిరాల అశోక్‌రెడ్డికి పశ్చిమ ప్రకాశంలో కీలకమైన ఈ మూడు నియోజకవర్గాలకు ఇన్చార్జిగా ఇవ్వడం వల్ల బిజెపి పార్టీ మరింత పురోగతి సాధించే దిశగా ఉంటుందని ఈ నియోజకవర్గాలలో పార్టీ మరింత బలోపేతం అవుతుంది అని బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు అశోక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com





## ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

చీరాల, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ ను చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ సోమవారం రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించడం జరిగిందని కరణం వెంకటేష్ తెలిపారు. తొలుత నియోజకవర్గ వైఎస్ఆర్సిపి వివిధ అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, నాయకులు కార్యకర్తలతో కరణం వెంకటేష్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ ప్రజలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానుల తదితరులు పాల్గొన్నారు.



## వెంకటరెడ్డికి నివాళులర్పించిన కోన

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లావారిపాలెం గ్రామానికి చెందిన నంగు పెద్ద వెంకట రెడ్డి పెద్ద కర్మ లో మాజీ డిప్యూటీ స్పీకర్ బాపట్ల వైసిపి ఇన్చార్జ్ రఘుపతి పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరెడ్డి, జి. సుబ్బారావు, యల్లావుల శ్రీనివాసరావు, బెనర్జీ, సర్పంచ్ ఏడుకొండలు, సూర్యనారాయణ రెడ్డి, నంగు సాంబి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## నిబంధనలు పాటించాలి: ఎస్సై జనార్ధన్

వేటపాలెం మేజర్ న్యూస్ : వాహనదారులు రవాణా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వేటపాలెం ఎస్సై జనార్ధన్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేటపాలెం ఎస్సై జనార్ధన్ నేతృత్వంలో 216 జాతీయ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, లారీలు తదితర వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు హాని కలిగించే నిర్లక్ష్యపు డ్రైవింగ్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. వాహనాలు నడిపే డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని, నిబంధనలు ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీల కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.







# సమన్వయంతో రైతుల సంక్షేమానికి కృషి చేయాలి





ఒంగోలు, మేజర్‌న్యూస్: సమన్వయంతో రైతుల సంక్షేమా నికి కృషి చేయాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. సోమ వారం ఒం గోలు వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెంకట్రావు అధ్యక్షతన మార్కెటింగ్ కమిటీ ప్రాంగణంలో అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్ చిట్టెం ప్రసాద్, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దామచర్ల పలు విషయాలు సూచించారు. రైతుల ప్రయోజన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం దామచర్లను ఘనంగా సత్కరించారు. మార్కెట్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, కూటమి నేతలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే మండల అభివృద్ధి సాధ్యం

సాగర్ ప్రధాన కాలువ
డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్
దేవినేని చలమయ్య



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంతోనే మండలం అభివృద్ధి చెందుతుందని త్రిపురాంతకం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నాగార్జునసాగర్ ప్రధాన కాలువ డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్ దేవినేని చలమయ్య అన్నారు. మండల కేంద్రంలో తనను కలిసిన సూర్య విలేకరితో చలమయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొట్టమొదట అధికారం చేపట్టినప్పుడు త్రిపురాంతకం మండలానికి విద్యుత్ సబ్‌స్టేషన్, ప్రభుత్వ వైద్యశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల. మండలంలోని గణపవరంలో ప్రభుత్వ గురుకుల బాలుర పాఠశాలను మంజూరు చేయించి అందరికీ అన్ని విధాల ఉపయోగపడేలా అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మేలైన పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే ఈ కార్యక్రమాలు చేపట్టిందని చలమయ్య పేర్కొన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు దృష్టికి తీసుకెళ్లి మండలానికి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని చలమయ్య స్పష్టం చేశారు.

## ప్రకాశం అభివృద్ధికి సీఎం అధిక ప్రాధాన్యత ఇవ్వాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం సూచించారు. నేడు జిల్లా పర్యటనకు ముఖ్యమంత్రి వస్తున్న నేపథ్యంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు సూచనలు చేశారు. జస్టిస్ శివరామకృష్ణన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నివేదికలో నవ్యాంధ్ర రాజధాని ప్రకాశం జిల్లా చెయ్యమన్నప్పటికీ నివేదికను పెడచెవిని పెట్టి ప్రకాశం జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని గుర్తు చేశారు. జిల్లా అభివృద్ధికి ఏ నాయకుడు పాటు పడటం లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో కూడా తీరని అన్యాయం ప్రకాశం జిల్లాకి చేశారని శ్రీపతి దుయ్యబట్టారు. వెలుగొండ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి రామాయపట్నం పోర్టును ప్రకాశం జిల్లాలో ఉండేటట్లు చూడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ప్రాజెక్టులు ప్రకాశం జిల్లాలో ఉండేటట్లు చూడాలని లేనిపక్షంలో తీవ్ర ఉద్యమంకి శ్రీకారం చుడతామని శ్రీపతి హెచ్చరించారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఉండి ఉంటే ప్రకాశం జిల్లా అగ్రస్థానంలో ఉండేదని ఆశాభావం వ్యక్తం చేశారు.



## పాఠశాల నిర్వహణ పనితీరు పట్ల సంతృప్తి: డిప్యూటీ డిఈఓ

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: బేస్తవారిపేటలో సోమవారం స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి నిర్వహణ పనితీరు సంతృప్తికరంగా ఉందని మార్కాపురం డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సోమవారం మధ్యాహ్నం జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కలుద్దాం పాఠశాల రికార్డులను పరిశీలించారు మధ్యాహ్న భోజన పనితీరు స్టాక్ రూమ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు గదిని మరమ్మత్తు చేసుకోవాలని సూచించారు. పీఎం శ్రీ పథకం కింద 19 లక్షల రూపాయలతో మంజూరైన లైబ్రరీ గది నిర్మాణాన్ని పరిశీలించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలన్నారు. ఆయన వెంట బెస్తవారి పేట ఎంఈఓ 1 మధుసూదన్ రెడ్డి, ఎంఈఓ 2 రమణారెడ్డి, కంభం ఎంఈఓ సత్తార్ పాల్గొన్నారు.



## కార్తిక దీపాలంకరణతో భక్తుల భజనలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని గణపవరం గ్రామంలో గల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీక సోమవారం సందర్భంగా 101 దీపాలతో దీపారాధన చేసి కార్తీక దీప కాంతులతో కలకలలాడింది. వచ్చిన భక్తులకు స్వామివారికి నైవేద్యంగా పెట్టిన ప్రసాదాలను భక్తులకు ఆలయ అర్చకులు అయి వచ్చిన భక్తులకు స్వామివారికి నైవేద్యంగా పెట్టిన ప్రసాదాలను భక్తులకు ఆలయ అర్చకులు అయితి మురళి శర్మ అధిక సంఖ్యలో మహిళలు కూడా ఈ భజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అప్రమత్తమైన చీరాల పోలీసులు





చీరాల మేజర్‌న్యూస్ : ఢిల్లీలో బాంబు పేలుళ్ళ ఘటనతో బాపట్ల జిల్లా చీరాల పోలీసులు అప్రమత్తమయ్యారు. చీరాల పట్టణంలోని రద్దీ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎండి మొయిన్ సూచనలమేరకు చీరాల టూ టౌన్ సీఐ నాగభూషణం చీరాల పట్టణంలోని సురేష్ మహల్‌లో రద్దీ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పట్టణంలోని పలు ఆలయాలలో, తనిఖీలు నిర్వహించారు. వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అనుమానస్పదంగా ఏ వ్యక్తి అయినా కనిపించిన ఏ వస్తువైనా కనిపించిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని చీరాల టూ టౌన్ సీఐ నాగభూషణం తెలిపారు.